మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...






Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :131 | శుక్రవారం 11 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-


# మూడు కోట్ల మందికి

## నాణ్యమైన సన్న బియ్యం..

- దొడ్డు బియ్యం దారి తప్పింది అందుకే సన్న బియ్యం వైపు అడుగులు
- ఎమ్మెల్యేలపై కీలక బాధ్యత - నేరుగా పర్యవేక్షణ చేయాలి
- ప్రజల ఇంటిలో భోజనం చేసి తెలుసుకోవాలి : ఉత్తమ్


2 లో

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం దేశవ్యాప్తంగా మరెక్కడా లేని విధంగా విస్తృతంగా కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పథకాన్ని పూర్తి పర్యవేక్షణతో నిర్వహించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. "ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే గొప్ప కార్యక్రమం. మూడు కోట్ల మందికి ప్రతి నెలా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణే. దేశంలో ఎక్కడా ఇటువంటి పథకం అమలులో లేదు," అని మంత్రి తెలిపారు.

# జింకల మృతికి కారణమైన వారిపై చర్యలేవీ?: హరీష్‌రావు


2 లో

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో నియమ నిబంధనలను ప్రభుత్వం ఉల్లంఘించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు మండిపడ్డారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, అన్ని ఆధారాలతో క్షేత్ర స్థాయి వాస్తవ పరిస్థితులతో సుప్రీం కోర్టు పరిధిలోని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీని కలిశామన్నారు. రైతు ఒక్క చెట్టు కొడితే కేసు నమోదు చేస్తున్నారు.. రైతుకు ఒక చట్టం.. రేవంత్ రెడ్డికి ఒక చట్టమా?" అంటూ హరీష్‌రావు ప్రశ్నించారు.

"కంచే చేను మేసినట్టిగా ప్రభుత్వం వేలాది చెట్లు నరికివేసింది. వైల్డ్ లైఫ్ యాక్ట్, వాల్టా యాక్ట్ ఉల్లంఘించి ప్రభుత్వం వ్యవహరించింది. మూడు జింకలు చనిపోయాయి. వన్య ప్రాణుల గూడును చెదరగొట్టారు. జింకల మృతికి కారణమైన అధికారులపైన చర్యలేవీ? పర్యావరణ విధ్వంసం జరిగితే అటవీ అధికారులు నిద్ర పోతున్నారా?. ప్రైవేట్ భూమి అయినా అందులో చెట్లు పెరిగితే అందులో వన్య ప్రాణులు గూడు ఏర్పాటుచేసుకుంటే అది అటవీ భూమిగా పరిగణిస్తారు.

# కచ్చితంగా మళ్లీ అధికారంలోకి వస్తాం..

### జగన్ 2.0 మీరు కోరుకున్న విధంగా ఉంటుంది..!

- 2.0 పాలనలో జగన్ మీకు కావాలనుకుంటున్న విధంగా చూస్తారు..
- ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు..
- ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని వైఎస్ ఆరోపించారు..

ఈసారి కచ్చితంగా మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. జగన్ 2.0 పాలనలో మీకు కావాలనుకుంటున్న విధంగా జగన్ ను చూస్తారంటూ ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేసిన ఆయన.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు.. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు నాయుడు.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ దుయ్యబట్టారు..



# యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్: సీఎం రేవంత్ రెడ్డి


2 లో

- రూ .2కే కిలో బియ్యం ఎన్టీఆర్ బ్రాండ్. ఐటి అంటే చంద్రబాబు ,ఆరోగ్య శ్రీ అంటే వైఎస్ గుర్తుకు వస్తారు
- కొంతమంది ఉద్యమాలే బ్రాండ్ అని గొప్పలు చెప్పకుంటారు
- యంగ్ ఇండియా స్కూల్ ఈజ్ మై బ్రాండ్
- ప్రతి నియోజకవర్గంలో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం
- ప్రీ-స్కూల్ విధానం తో కొత్త విద్యా మార్గదర్శనం
- పోలీసు స్కూల్‌కు రూ.100 కోట్లు - ముఖ్యమంత్రి ప్రకటన
- పోలీసు స్కూల్ రాజకీయం కాదు, మేనిఫెస్టోలో భాగమే - సీఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణలో పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని తెలిపారు. ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ బ్రాండ్ అని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఆయన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. పోలీసు శాఖపై మాకు స్పష్టమైన ఆలోచన ఉంది.**

దేశంలో ఉన్న గొప్ప వర్సిటీలు నెహ్రూ స్థాపించినవే. 16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి. ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం అంటే వైఎస్సార్ గుర్తుకువస్తారు. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్ గా నియమించుకున్నాం. ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉంది. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచాం.

# మాయ చేశారు... మభ్య పెట్టారు

- ఆరు గ్యారంటీల అమలు అసాధ్యమేనా..
- రేవంత్ రెడ్డి ని నమ్మేదెలా..?
- కాంగ్రెస్ ప్రజాదరణ కోల్పోతుంది ఇందుకేనా..?




**క్రాంతిన్యూస్ ప్రత్యేక కథనం**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం.. ధనిక రాష్ట్రంగా ముందుకు సాగుతున్నాం అని ప్రజలు సంతోషిస్తున్న సమయంలోనే ఈ స్థాయిలో ఖర్చు పెడుతున్నారు. అవసరం లేని పథకాలను అమలు చేస్తున్నారు. ఇంకా ఎన్నో పథకాలను ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఏ పని చేయలేక పోతుంది. మేం అధికారంలోకి వస్తే ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తాం. ఒక్కో కుటుంబాన్ని ఆర్థికంగా ముందుకు నిలుపుతాం. అంటూ ఎన్నో పథకాల హామీలు చూపిస్తూ ప్రజలకు చెప్పుకుంటూ వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మారు ప్రజలు. ఆరు గ్యారెంటీ ల పేరుతో అమాయక ప్రజలు మోసపోయిన ఘటనపై ప్రత్యేక కథనం.

మన రాష్ట్ర బడ్జెట్ ఎంత మనకు వచ్చే ఆదాయం ఎంత మనం ఎంత మొత్తంలో ప్రజలకు డబ్బు కేటాయించగలం అనేటువంటి విషయాలు తెలుసుకోకుండానే ఇష్టారీతిలో హామీలు ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ఏం చేస్తోంది. మనకు వచ్చే ఆదాయం ఎంతో తెలవకుండానే హామీలు ఇచ్చారా.. ఇప్పుడు ఎందుకు నెరవేర్చలేక పోతున్నారు.. అనేది ఒక్కసారి పరిశీలిస్తే.. 6 గ్యారంటీల పేరుతో అమాయక ప్రజలు మోసపోయారని విషయం బహిర్గతమవుతుంది... ఎలాగైనా అధికార పీఠాన్ని దక్కించుకోవాలని చూసి కొందరు ఎలాగైనా బూటకపు హామీలు ఇచ్చి అధికారాన్ని చేపట్టాలనుకున్నారు. రాష్ట్ర బడ్జెట్ తో ప్రమేయం లేకుండానే ఆరోగ్యారెంటీ ల పేరుతో 420 హామీలు ఇచ్చారు. అందులో కేవలం ఉచిత బస్సు ప్రయాణం అంటూ మహిళలు మభ్య పెట్టె ప్రయత్నం చేశారు. దీనివల్ల ప్రజలకు ఒరిగిన ప్రయోజనం ఏంటి. పేదల కడుపు నిండుతుందా.. ఎంతోమంది ప్రయోజనం పొందుతున్నారు.. అనేటువంటిది లేకుండానే ముందుకు సాగారు.

2 లో


## నేటిమాట

"కష్టపడి పని చేస్తే, విజయం ఎప్పటికైనా వస్తుంది... అది ఆలస్యమవ్వొచ్చు, కానీ వదిలిపోదు."



- కోణిదెల చిరంజీవి

# తెలంగాణ రాష్ట్రానికి భూకంప హెచ్చరిక


2 లో

తెలంగాణకు భూకంప హెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది. రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూకంప తీవ్రత గట్టిగా ఉంటుందని చెబుతున్నారు. ఆ భూకంప తీవ్రత హైదరాబాద్, అలాగే అమరావతి వరకు కూడా ఉంటుందని అంటున్నారు. తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం చేసింది. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండం సమీపంలో భారీ భూకంపం సంభవించి అవకాశం ఉందని.. ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని అందులో పేర్కొంది.

# అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం.. బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదు..

### కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ఫైర్

ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు.

2 లో



## యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్: రేవంత్

తెలంగాణలో పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని తెలిపారు. ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ బ్రాండ్ అని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని స్పష్టం చేశారు.
రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఆయన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. పోలీసు శాఖపై మాకు స్పష్టమైన ఆలోచన ఉంది. దేశంలో ఉన్న గొప్ప వర్సిటీలు నెహ్రూ స్థాపించినవే. 16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్‌ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి.

ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం అంటే వైఎస్సార్ గుర్తుకువస్తారు. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్ గా నియమించుకున్నాం. ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉంది. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచాం. పోలీసు స్కూల్ విషయంలో రాజకీయం లేదు.

వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నాం. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి.. ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది' అంటూ కామెంట్స్ చేశారు

## మూడు కోట్ల మందికి నాణ్యమైన సన్న బియ్యం.. దేశంలోనే మొదటి సారి

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం దేశవ్యాప్తంగా మరెక్కడా లేని విధంగా విస్తృతంగా కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పథకాన్ని పూర్తి పర్యవేక్షణతో నిర్వహించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. "ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే గొప్ప కార్యక్రమం. మూడు కోట్ల మందికి ప్రతి నెలా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణే. దేశంలో ఎక్కడా ఇటువంటి పథకం అమలులో లేదు," అని మంత్రి తెలిపారు.
ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నట్లు, గతంలో సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యం పేదలకు చేరకపోవడం వల్లనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఎంపిక చేసిందని తెలిపారు. "అది మధ్యలోనే దారి మళ్లి, అసలు లబ్దిదారులకు చేరకుండా తేడా వచ్చింది. అందుకే ఈసారి సన్న బియ్యాన్ని తీసుకువచ్చాం," అని వివరించారు. ఈ పథకం విజయవంతం కావాలంటే, ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో పథకం అమలును దగ్గర నుండి పర్యవేక్షించాల్సిందే అని మంత్రి స్పష్టం చేశారు. "సన్న బియ్యం పేదలకు న్యాయంగా అందేలా చూసే బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిదే," అని అన్నారు.
ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విశేష సూచన చేశారు: "ప్రతి ప్రజాప్రతినిధి, ఒక్కసారి అయినా సన్న బియ్యం తీసుకునే లబ్దిదారుల ఇంటిలో భోజనం చేయాలి. అప్పుడే వారు తినే అన్నం నాణ్యత ఎలా ఉందో తెలిసి వస్తుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని కేవలం రేషన్ సరఫరాగా కాకుండా, ఆహార భద్రతకు సంకేతంగా తీసుకుంటోంది. అన్ని శాఖల సమన్వయంతో సన్న బియ్యం సరఫరాలో అక్రమాలు, లోపాలు లేకుండా చూడటం, అధికారుల కర్తవ్యం అని మంత్రి తెలిపారు.
అంతేకాకుండా.. 'సన్నబియ్యం విషయంలో ప్రతిపక్షాల ఆరోపణలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా తిప్పికొట్టాలి. గతంలో సంవత్సరానికి 24 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశాం. ఇప్పుడు 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి కేవలం 49 వేల కార్డులే ఎక్కువ ఇచ్చారు. ఇప్పుడు 30 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు కలెక్టర్లు పరిశీలిస్తున్నారు. ప్రతీ అర్హునికి రేషన్ కార్డును అందిస్తాం.' అని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రానికి భూకంప హెచ్చరిక

తెలంగాణకు భూకంప హెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది. రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూకంప తీవ్రత గట్టిగా ఉంటుందని చెబుతున్నారు. ఆ భూకంప తీవ్రత హైదరాబాద్, అలాగే అమరావతి వరకు కూడా ఉంటుందని అంటున్నారు. తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం చేసింది. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండం సమీపంలో భారీ భూకంపం సంభవించి అవకాశం ఉందని.. ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని అందులో పేర్కొంది.

అయితే ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ సంస్థ భూకంపం సూచనలను ఎవరూ కూడా ధృవీకరించని పరిస్థితి. ప్రభుత్వ వర్గాలు గానీ, శాస్త్రీయ సంస్థలు ఎవరూ ధృవీకరించడం లేదు. భూకంపాలను కచ్చితంగా ముందస్తుగా అంచనా వేయడం ప్రస్తుతం శాస్త్రీయంగా సాధ్యం కాదని, ఇలాంటి సూచనలు తరచుగా నిర్ధారణకు నోచుకోవని అధికారులు చెబుతున్న మాట. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పెసిఫిక్ జోన్ రెండు, మూడులో ఉన్నాయి. ఇవి తక్కువ నుంచి మోస్తారు భూకంప ప్రమాదాన్ని మాత్రమే సూచిస్తాయి. గతంలో ఈ ప్రాంతంలో కొన్ని చిన్న చిన్న భూకంపాలు సంభవించాయి. అవి ఏమాత్రం నష్టం కలిగించలేదు.

రామగుండం పరిసర ప్రాంతాల్లో భారీ భూకంపం సంభవించే అవకాశం ఉందని అధికారిక సమాచారం. అయితే భూకంపాల విషయంలో అప్రమత్తంగా ఉండటం మంచిదే. కానీ నిర్ధారణలేని సమాచారంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఐఎండీకి సంబంధించిన అధికారులు చెబుతున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో గతంలో చిన్న నుంచి మోస్తారు తీవ్రత గల భూకంపాలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఎర్త్‌క్వేక్ వెబ్ సైట్ మాత్రం రామగుండం సమీపంలో భూకంప ప్రమాదం వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతోంది.

ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లో భూకంపాల రికార్డు కూడా పెద్దగా లేదు. కొద్ది సందర్భాల్లో స్వల్ప భూకంపాలు ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. 1969 ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రాంతంలో 5.1 తీవ్రత గల భూకంపం వచ్చింది. అది అప్పల్లో రాష్ట్రాన్ని బాగా ఊపేసిందని చెప్పొచ్చు. ఆ తరువాత 1998లో తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లా 4.5 తీవ్రతతో ప్రకంపనలు నమోదు అయ్యాయి. అలాగే హైదరాబాద్‌లో 1984, 1999, 2013లో చిన్న భూకంపాలు మాత్రమే సంభవించగా... ప్రజలు ఒక్కసారిగా భయపడిపోయారు. కానీ ఎలాంటి ఆస్తి నష్టం కూడా సంభవించలేదు. అలాగే శ్రీశైలం డ్యాం పరిసరాల్లో కొన్ని సందర్భాల్లో భూమి కంపించినట్లు రికార్డు అయ్యాయి. అయితే భూకంపాల రాకను కచ్చితంగా అంచనాలు వేయడం ఇప్పటికీ శాస్త్రీయంగా సాధ్యం కాదు కాబట్టి భద్రతా చర్యలు తీసుకోవడం మంచిది. తెలుగు రాష్ట్రాల్లో భారీ భూకంపాలు సంభవించనప్పటికీ ప్రకృతి ఎప్పుడు ఎలా ఉంటుందో చెప్పడం కష్టం కాబట్టి అప్రమత్తంగా ఉండటం మంచిదన్నది అధికారుల మాట.

## కచ్చితంగా మళ్లీ అధికారంలోకి వస్తాం..

### జగన్ 2.0 మీరు కోరుకున్న విధంగా ఉంటుంది..!

మొదటి పేజీ తరువాయి

తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశానికి హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు దిశా నిర్దేశం చేశారు జగన్.. మంచి చేశాం కాబట్టే ఇవాళ వైసీపీ నేతలు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారాయన.. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లామన్నారు జగన్.. ఆ ప్రస్థానంలో వైసీపీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా ఎదిగింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ విలువలు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన వైసీపీలో ఈ రెండింటిని చూసి తనతో పాటుగా అందరూ అడుగులో అడుగు వేశారన్నారు.. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. పదిశాతం ప్రజలు జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబుకూడా చేస్తాడని నమ్మారు కాబట్టే 50 శాతం నుంచి 40 శాతానికి వైసీపీ ఓటు షేరు తగ్గింది.. చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు పెట్టిన చంద్రబాబు హామీలు నెరవేరుస్తాడని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నా.. హామీలు అమలు చేయాలంటే భయం వేస్తుందంటూ చంద్రబాబు రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నారన్నారు జగన్..

ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేశారు మాజీ సీఎం జగన్.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆయన ఆరోపించారు.. వైసీపీ అన్నా.. వైసీపీ కార్యకర్త అన్నా కూడా చంద్రబాబుకు భయం. హామీల అమల్లో, పాలనలో ఘోరంగా ఆయన విఫలమయ్యారు. టీడీపీ కేడర్, నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలకు దగ్గరకు వెళ్తే కచ్చితంగా నిలదీస్తారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన చేస్తున్నారు.. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతి గ్రామంలోనూ మద్యం షాపులు, బెల్టుషాపులు యధేచ్ఛగా వెలిశాయి. పేకాట క్లబ్బులు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు నడుస్తున్నాయి. వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. చంద్రబాబు పాలనలో ఆరు నెలలు తిరక్కముందే ప్రజలకు తోడుగా మనం నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది.. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో వైసీపీ 10కి 9 చోట్ల గెలిచింది.. అక్కడ గెలవాల్సింది వైసీపీ అయితే అక్కడ ఎన్నికను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరించే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై, ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్‌లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ టీడీపీకి అనుకూలంగా ఓటేయమని బెదిరించారు. వైసీపీ పార్టీ ఎంపీటీసీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బైండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే పార్టీ జిల్లా అధ్యక్షురాలు మీద, ఇన్‌ఛార్జి మీద కేసులు పెట్టారు. దీని తర్వాత మన పార్టీ తరఫున యాక్టివ్‌గా ఉన్న లింగమయ్యను హత్యచేశారని ఆరోపించారు.. ఇంతలా దిగజారిపోవాల్సిన అవసరం ఉందా.. ఏపీ పూర్వపు బిహార్ రాష్ట్రంలా తయారయ్యింది.. ఇలాంటి పరిస్థితుల మధ్య మనం యుద్ధం చేస్తున్నాం.. కష్టాలు అనేవి శాశ్వతంగా ఉండవు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడాలి.. వైసీపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది.. జగన్ 2.%ా% లో ప్రతి కార్యకర్తకు జగన్ భరోసాగా ఉంటాడని స్పష్టం చేశారు.. సమావేశానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు..

## అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం.. బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదు.. కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

'నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు ఫలక్ నుమా ఆర్వోబీని పట్టించుకునే పరిస్థితి లేదు ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదు .శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి .శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి .పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు .కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ?హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా! అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## బావ బామ్మర్దులు పదేళ్ళు ఏం చేశారు?

### రఘునందన్ రావు

కాగా కేంద్ర కమిటీతో తెలంగాణ బీజేపీ నేతలు కమిటీతో భేటీ అయ్యారు.అనంతరం బీజేపీ నేతలు మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ళు బీఆర్ఎస్ నేతలు నిద్రపోయి ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఉద్దేశం ఒకటేనని.. భూములు అమ్ముకోవడమే వారి లక్ష్యం అని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సెంట్రల్ యూనివర్సిటీ భూములను అడ్డగోలుగా అమ్మేశారని, ఎవరికి పడితే వారికి రోడ్లు వేసుకోవడానికి అనుమతులు మంజూరు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న మీరు ఏం చేశారని, ఎక్కడికి పోయారని నిలదీశారు. వర్సిటీ భూములపై ఇప్పుడు బావ బామ్మర్దులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని.. దొంగే దొంగ అన్నట్లు కేటీఆర్, హరీష్ రావు వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు.

## రేవంత్.. నోరు అదుపులో పెట్టుకో

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తెలంగాణ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి అన్నారు.



గుజరాత్‌లో అహ్మదాబాద్ వేదికగా జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సదస్సు 'న్యాయ్‌పథ్'లో.. బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు చాలా ప్రమాదకమైన వారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అంతేకాదు, గాంధీ ఆలోచనలను రాహుల్ గాంధీ ముందుకు తీసుకెళుతుంటే ప్రధాని మోదీ గాడ్సే విధానాలను ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.
సీఎం రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏలేటి మహేశ్వరరెడ్డి మాట్లాడారు. రేవంత్ మతి స్థిమితం లేకుండా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు. రాహుల్ మెప్పు కోసం మాట్లాడారు. రేవంత్ తెలంగాణను రాహుల్ గాంధీ పాదాల వద్ద తాకట్టు పెట్టారు. రాజ్యాంగేతర శక్తి మీనాక్షి నటరాజన్ సెక్రటేరియేట్‌లో అడుగు పెట్టారు. సీఎం లేనప్పుడు అజ్ఞాత వ్యక్తి సెక్రటరియేట్‌లో రివ్యూ చరిత్రలో లేదు. రేవంత్ నీ స్థాయిని మించి మోదీపై మాట్లాడటం మానుకో. ప్రధాని పదవి కోసం నెహ్రూ దేశాన్ని ముక్కలు చేశారు. దేశ విభజనకు కారణం కాంగ్రెస్. రేవంత్ చరిత్ర మర్చిపోయిన దేశ ప్రజలు మర్చిపోలేదు. హామీలు అమలు చేయకుండా అహ్మదాబాద్‌లో గొప్పలు చెప్తావా?గ్యారంటీలపై చర్చకు సిద్ధమా? రాహుల్ గాంధీపై తెలంగాణ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు.

హామీలు అమలు చేయనందుకు ఆయన్ను రాష్ట్రంలోకి అడుగు పెట్టనివ్వరు. దమ్ముంటే హెచ్‌సీయూలో రాహుల్ గాంధీ మీటింగ్ పెడతారా? త్వరలో కాంగ్రెస్ ముక్త్ భారత్ రాబోతుంది. రేవంత్ ఇచ్చిన హామీలు నెరవేర్చగలనే నమ్మకం ఉంటే రాజీనామా చేసి ఇప్పటికీ ఇప్పుడు ఎన్నికలకు వెళ్లే దమ్ముందా?' అని ప్రశ్నించారు.

## బీజేపీకి రేవంత్ సహకారం.. ఎంపీ అరవింద్ సంచలన కామెంట్స్..

నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారం రావడం అనేది తమ పార్టీ నేతల చేతుల్లోనే ఉందన్న ఆయన.. దీనికి రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఎంపీ అరవింద్.. తెలంగాణ రాజకీయాలను చూస్తే తన చిన్నప్పుడు స్కూల్‌లో చదువుకున్న పాఠం గుర్తుకు వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి పద్ధతి, పనితీరు ఇన్‌స్టిట్యూషన్స్ ఆర్ నాట్ కరప్ట్ ఇండివిజువల్స్ కరప్ట్ అన్న విధంగా ఉందంటూ విమర్శలు గుప్పించారు. ఈ సూత్రం సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ బీజేపీకి సరిగ్గా వర్తిస్తుందన్నారు.

తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం నీ వల్ల కాదు కదా.. నీ ఒబాస్ రాహుల్ గాంధీ వల్ల కూడా కాదంటూ సీఏ రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీజేపీని అడుగు పెట్టనివ్వము అన్నంత ఈజీగా కాదన్నారు. తన రెండు అడుగులు చాలు.. తెలంగాణలో బీజేపీ ఉందని చెప్పడానికి అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాడమనే అంశం తమ పార్టీ నేతల చేతిలోనే ఉందన్న ఎంపీ.. ఇందుకు రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌కు ఉన్న దమ్ము ధైర్యం నీకు లేదా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ ప్రశ్నించారు. నిన్ను జైల్లో వేసిన వారిని ఎందుకు జైలుకు పంపలేకపోతున్నావ్ అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రికి రోషం, పౌరుషం లేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా ఎంపీ అరవింద్ విరుచుకుపడ్డారు. కేటీఆర్ ఓ బచ్చా అని.. అతను ఏం మాట్లాడుతాడో అతనికే తెలియదని వ్యాఖ్యానించారు. హెచ్‌సీయూ భూములన కబ్జా చేసిన బీజేపీ ఎంపీ ఎవరో దమ్ముంటే బయటపెట్టాలని కేటీఆర్‌కు ఎంపీ ధర్మపురి అరవింద్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి.. కేసీఆర్ కంటే అత్యంత ప్రమాదకారి అని.. హైదరాబాద్‌ను బేస్‌మెంట్‌త సహా కూల్చివేయడం ఖాయం అని వ్యాఖ్యానించారు.

## జింకల మృతికి కారణమైన వారిపై చర్యలేవీ?

మొదటి పేజీ తరువాయి

### :హరీష్‌రావు

హైకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ సెలవు దినాలు చూసుకుని మరి జేసీబీలతో చెట్లు నరికివేశారు. కంచ గచ్చి బౌలి భూములు హెచ్‌సీయూ అధీనంలో ఉందని గతంలోనే ఆర్డీవో, కలెక్టర్ కలెక్టర్ లేఖ రాశారు. సీఎం రేవంత్ ఈ భూమిని మాడ్యూగేట్ చేసి 10 వేల కోట్ల అప్పు తెచ్చారు. అప్పు ఇప్పించిన బ్రోకర్‌కు 169 కోట్ల 83 లక్షలు చెల్లించారు. ఈ భూములను అమ్మి సీఎం రేవంత్ 40 వేల కోట్లు తేవాలని సీఎం రేవంత్ ప్రయత్నం" అంటూ హరీష్‌రావు ఆరోపించారు.
సుప్రీంకోర్టు ఆదేశాల ఉల్లంఘన జరుగుతుంది. నిన్న సాయంత్రం టీజీఐఐసీ భూమి అని బోర్టులు ఏర్పాటు చేశారు. కంచ భూముల విధ్వంసంలో పోలీస్ శాఖ పాత్ర కూడా ఉంది. గతంలో కొత్త సచివాలయం నిర్మించే సమయంలో చెట్లు నరకొద్దంటూ గ్రీన్ ట్రిబ్యునల్‌కి వెళ్లిన రేవంత్‌కు ఇన్ని చెట్లు నరకొద్దూ అని తెలియదా?. యూనివర్సిటీ భూములు తమకే చెందాలని విద్యార్థులు అడిగితే వారిపై కేసులు పెట్టారు. ఈ ప్రభుత్వం శాశ్వతం కాదు" అని హరీష్‌రావు వ్యాఖ్యానించారు.

## మాయ చేశారు... మభ్య పెట్టారు

మొదటి పేజీ తరువాయి

గతంలో ఇచ్చిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, పథకాలను యధావిధిగా కొనసాగిస్తున్నారే తప్పా తులం బంగారం అదనంగా ఇస్తామన్నా పథకం ఎక్కడ పోయింది.
ఒక్కో మహిళకు రూ. 2500 ఇస్తామని చెప్పిన మాటలు నీతి మూటలుగానే మారిపోయే తప్పా.. ఆచరణలో మాత్రం అమలుకు నోచుకోలేదు. పేదరికంలో ఉన్న మాకు ఎంతో లబ్ధి జరుగుతుంది అని ఆశించిన మహిళలు ఆ పథకం కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. దొడ్డు బియ్యం ఇచ్చే స్థానంలో సన్నబియ్యం ఇచ్చినంత మాత్రాన పేదల బతుకులు మార్పు జరుగుతోందా.. ఇది సైతం కేంద్ర ప్రభుత్వ పథకమే కదా మీరు చేసింది ఏందని అనేటువంటి జనం లేకపోయారా.. తామేదో చేస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అర్థం అవుతూనే ఉంది... ప్రజా ప్రభుత్వం అంటూ ముందుకు సాగుతున్న ప్రభుత్వం పైన విమర్శలు వెలువెత్తుతూనే ఉన్నాయి.. స్థానిక సంస్థల ఎన్నికల ఉత్తమ ఓటమి తప్పదని గుర్తించిన ఆ ప్రజా ప్రభుత్వమే ప్రయోజనాలను విస్మరించిందని అపవాదను మూటగట్టుకుంటూనే ఉంది... ఏదో చేస్తామని వచ్చిన ప్రభుత్వం ఏమి చేయలేక పోతుంది ఇలాంటి ప్రభుత్వాన్ని మేం గెలిపించామా.. ఇంతకంటే గత ప్రభుత్వ బాగా చేసింది కదా అనే ఆలోచనలో ప్రజలు ఆలోచనలో పడ్డారు. ఇలాంటి పరిస్థితి రావడానికి కారణం ఏంటి.. మాయ మాటలు చెబుతూ మభ్యపెడుతూ బూటకపు హామీలు ఇవ్వడమే కదా.. ఇచ్చిన వాటిలో కొన్నింటినైనా అమలు చేస్తే ప్రజలు ప్రభుత్వం పై విశ్వాసం పెంచుకునేవారు కదా... మరి ఎందుకు ఇలాంటి అపవాదిని మూటకట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది. 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైంది అని చెప్పడానికి ఎలాంటి సంకోచ పరిస్థితి లేదు. ఎలాగైనా అధికారంలోకి రావాలని వచ్చారే తప్పా ప్రజా ప్రయోజనాలను పట్టించుకున్న పాపాన పోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పూర్తి స్వేచ్ఛ ఉంటుందని చెప్పుకుంటున్న ఆ ప్రభుత్వం లో ఒకరి మాటలు ఒకరికి పొసగడండం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు ఏమి న్యాయం జరుగుతుంది. రాజకీయ లబ్ధి కోసం మాటలు మాట్లాడుకోవడమే తప్పా.. ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేశారు. 6 గ్యారంటీల అమలు.. గాల్లో దీపంలా మారాయి.. అమలు అయితాయి లేదంటే లేదు అనే పరిస్థితిలో మారాయి. రాజకీయ నాయకులు అంటేనే ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదు తెలియని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు ప్రవర్తించిన తీరు... ఇచ్చిన హామీలు నెరవేర్చ లేనప్పుడు ఎందుకు ఇవ్వడం అని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రైతులకు గుడ్ న్యూస్..

రాష్ట్రంలో ప్రతి గ్రామానికి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నాణ్యమైన విత్తనం అనే నూతన కార్యక్రమాన్ని జూన్ మొదటి వారంలో సీఎం రేవంత్?రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుంచి రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు అనేక రకాల కొత్త వంగడాలను అభివృద్ధి పరిచారని, వాటిలో ప్రాముఖ్యం పొందిన విత్తనాలను రైతాంగానికి అందించడం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలను వారి స్థాయిలోనే ఉత్పత్తి చేసుకునే విధంగా ప్రోత్సహించ వచ్చున్నారు.
గురువారం సచివాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉత్పత్తి చేసి, అన్ని రకాల నాణ్యత పరీక్షలు నిర్వహించిన విత్తనాన్ని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 వేల గ్రామాలలోని ప్రతి గ్రామం నుంచి మూడు నుంచి ఐదుగురు ఆసక్తి కలిగిన అభ్యుదయ రైతులకు జూన్ మొదటి వారంలో ఈ పథకం కింద పంపిణీ చేస్తామన్నారు. ఈ పథకంలో సుమారుగా 2500 నుంచి 3 వేల క్వింటాళ్ల ఐదు ప్రధాన పంటల విత్తనాలు(వరి, కంది, పెసర, మినుము మరియు జొన్న) దాదాపు 40 వేల మంది రైతులకు పంపిణీ చేస్తామని వెల్లడించారు.

# పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి

**-గుండు వెంకటనర్సు**
**-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి**



మోత్కూర్ 10ఏప్రిల్( క్రాంతి న్యూస్ ): కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ పై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలోని వలిగొండ తొర్రూర్ రోడ్డు లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో పేదలు బ్రతుకలేని పరిస్థితి ఏర్పడిందని, ఎ రంగంలో చూసిన ధరలు అకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. 2014 లో పెట్రోల్ లీటర్ ధర 71 రూపాయలు ఉండగా ఇప్పుడు అది ఏకంగా 107 కు చేరిందని, డీజిల్ లీటర్ 55 రూ, ఉండగా ఇప్పుడు 96 కు చేరిందని, కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర రూ 50 కి పెంచడం మూలంగా గ్యాస్ ధర 876 నుండి 905 పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధిలేక నిత్యావసర సరుకులు కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నారని, పెట్టుబడి దారులకు లక్షల కోట్ల రుణాలకు రాయితీలు ఇచ్చి ఆ బారాన్ని పేద ప్రజలపై వేస్తోందని విమర్శించ్చారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. %+ర్% పేరుతో పన్నులు వేసి, ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అంతర్జాతీయంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, శాఖ సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య,వెంది యాదగిరి, చింతకింది సోమరాజు, దడిపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ లో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా



భారతీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక దినోత్సవ పురస్కరించుకొని ఈరోజు మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని 05వ బూతులో బూత్అధ్యక్షులు మధు శ్రీనివాస్ పార్టీ జెండా ఆవిష్కరించారు అనంతరం గ్రామ చలో -బస్తి చలో కార్యక్రమంలో భాగంగా సాయి నగర్ కాలనీ వాసులను అక్కడి సమస్యలను అడిగి తెలుసుకోవడం అనంతరం స్వచ్ఛతాఅభియాన్ కార్యక్రమంలో భాగంగా సాయిబాబా దేవాలయ పరిసరాల్లో శుభ్రపరచడం జరిగినది, బిజెపి మోత్కూర్ పట్టణ శాఖ అధ్యక్షులు చాడ మంజుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమనరసయ్య జిల్లా నాయకులు శ్రీనివాస్ పోచం సోమయ్య. ఆవిర్భావ దినోత్సవ కన్వీనర్ చేకూరు మల్లేశం అసెంబ్లీ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న మహిళా నాయకురాలు మరాఠి విజయలక్ష్మి మధు సోమేశ్వరి ఏషబోయిన రమణ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎడ్ల రాము పట్టణ నాయకులు ముత్తినేని తిరుమలేష్ జినుకల దశరథ బీసు మధు టంగుటూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆహారాన్ని భుజించే ముందు శుభ్రత పాటించాలి

వనపర్తి,10 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): గర్భిణీలు ఆహార విషయంలో జాగ్రత్త పాటించి, ఆహారానికి ముందు తప్పకుండా శుభ్రత పాటించాలనీ సీడీపీవో హాజీరా అన్నారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పిర్లగుట్ట 1వ అంగన్వాడి కేంద్రంలో హ్యాండ్ వాష్ కార్యక్రమం మరియు స్త్రీలు గర్భిణీలు వున్నపుడు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి వనపర్తి సీడీపీఓ హాజీరా బాలింతలకు వివరించారు.చిన్నపిల్లలతో భోజన సమయంలో అంగన్వాడి చిన్నపిల్లలకు,గర్భవతులకు అవగాహన కల్పించారు.వారు మాట్లాడుతూ మనం తీసుకునే ప్రతి ఆహారం వారి వ్యక్తిగత పరిశుభ్రత హ్యాండ్ వాష్ తదితర అంశాలపై పూర్తి శ్రద్ధ కనబరచాలని వారు సూచించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డా.గాదరి కిశోర్ కుమార్,



మోత్కూరు 10ఏప్రిల్ (క్రాంతిన్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలోని శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి పంక్షన్ హాల్లో బిఆర్ఎస్ నాయకులు కంబాలపల్లి మచ్చగిరి యాదవ్ కుమారుడు మహేష్ ప్రవళిక ల వివాహవేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్,కంచర్ల భూపాల్ రెడ్డి. బూడిద భిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొణతం యాకుబ్ రెడ్డి.చిప్పలపల్లి మహేందర్. మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పెంచిన పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు తగ్గించాలి

**డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రోడ్డుపై గ్యాస్ సిలిండర్లతో నిరసన**




మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 10(క్రాంతిన్యూస్ ): పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకు 9సార్లు పెట్రోలియం గ్యాస్ ఉత్పత్తుల ధరలు పెంచి ప్రజలపై భారాల మోపిందని ఆందోళన వ్యక్తం చేశారు... ప్రపంచవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు సగానికి సగం తగ్గిపోయినప్పటికీ మన దేశంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంచడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు... కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లు ప్రజలకు ఉచితంగా ఇస్తామనీ ఒక ప్రక్క చెబుతూనే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి పేదలు మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతున్నారు అని అన్నారు...పెట్రోలియం ఉత్పత్తులైన గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం అంటే ప్రజలు కొనే అన్ని నిత్యవసర సరుకులు ధరలు పరోక్షంగా పెంచడమేనని అన్నారు.. ధరలు ఒక వైపు పెంచుతూనే ఆ భారం ప్రజలపై పడదనీ అబద్ధాలు చెప్పడం మరి ఆశ్చర్యంగా ఉందని విమర్శించారు... తక్షణమే పెంచిన పెట్రోలియం ఉత్పత్తులు ధరలు తగ్గించాలని డిమాండ్ చేసారు, లేనియెడల ప్రజాగ్రహానికి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం గురి కాక తప్పదని, ప్రజల తరఫున సిపిఎం పోరాడుతుందని హెచ్చరించారు...

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు.అలవాలా వీరయ్య.పాపారావు.సమ్మెట రాజమౌళి.దూడ్డెలా రామ్మూర్తి.కుంట ఉపేందర్.వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు. పట్టణ కమిటీ సభ్యులు చిపిరి యాకయ్య. కుమ్మరి కుంట్ల నాగన్న. హేమ నాయక్. చాగంటి భాగ్యమ్మ. వంకుడోతు రమాదేవి. పంజాల ఉపేంద్ర. లాలయ్య. గౌని.మందుల మహేందర్.వెంకన్న.యామగాని వెంకన్న. పులి గుజ్జు వెంకన్న.బానోతు ప్రకాష్. భూక్యా రాజేష్.తదితరులు పాల్గున్నారు

# పోక్సో కేసులో వ్యక్తికి జీవిత ఖైదు


**నిందితుడికి శిక్ష పడే విధంగా కృషి చేసిన న్యాయాధికారులు మరియు పోలీసు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

భద్రాద్రి కొత్తగూడెం , ఏప్రిల్ 10(క్రాంతిన్యూస్ ):పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదును విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం తీర్పును వెల్లడించారు.


కేసు వివరాలు ఇలా...

ఇల్లందు మండలం తంగేళ్లగడ్డకు చెందిన భూక్య నాగేశ్వరరావు అలియాస్ నగేష్ తన బంధువు కుమార్తెలయిన ఆరు సంవత్సరాల బాలికను,నాలుగు సంవత్సరాల బాలిక చెల్లెలు ఇద్దరిని చాక్లెట్ ఇస్తానని చెప్పి 04-07-2024 తేదీన తన ఇంట్లోకి తీసుకొని వెళ్లి అఘాయిత్యానికి పాల్పడగా వారి అరుపులకు నాగేశ్వరరావు పారిపోయినాడు. ఇట్టి విషయమై బాలిక తండ్రి 2024 జూలై 5న ఇల్లందు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా సర్కిల్ ఇన్ స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ కేసు నమోదు చేయడమైనది. అప్పుడు ఇల్లందు డిఎస్పి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి ఎస్కే.అబ్దుల్ రెహమాన్ విచారణ చేపట్టినారు. తదనంతరం ఇల్లందు డిఎస్పి చంద్రబాను ధర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసినారు. ప్రాసెక్యూషన్ తరఫున కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు.ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరము జడ్జి భూక్యా నాగేష్ ఏ నాగేశ్వరరావు పై నేరం రుజువు అయినందున అతనికి జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు. ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషిచేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, ఇల్లందు సీఐ సత్యనారాయణ మరియు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి,భరోసా సెంటర్ కొత్తగూడెం లీగల్ ఆఫీసర్ గద్దాడ శిరీష, కోర్ట్ నోడల్ ఆఫీసర్ ఎస్సై జి.ప్రవీణ్ కుమార్, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్కే అబ్దుల్ ఘని,కోర్టు డ్యూటీ ఆఫీసర్ తాళ్లూరి శ్రీనివాసరావు లను గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.









# విద్యుత్తు ఉద్యోగుల భద్రతను మెరుగుపర్చడానికి చర్యలు


ములుగు, , ఏప్రిల్ 10(క్రాంతిన్యూస్ ): క్షేత్ర స్థాయిలో పని చేయు విద్యుత్తు ఉద్యోగుల భద్రతతను మెరుగుపర్చడానికి టీజిఎన్పిడిసిఎల్(సిఎండి) ఆదేశానుసారం గురువారం ములుగు డిగ్రీ కళాశాలలో ఎస్ ఈ ఆపరేషన్ భూపాలపల్లి మల్బూరు నాయక్ అధ్యక్షతన ఐదు మండలాల (ములుగు,మాలపల్లి, వెంకటాపుర్,గోవిందరావుపేట , తాడ్వాయి) విద్యుత్ ఉద్యోగులకు ఎల్ సి (లైన్ క్లియర్ ) అప్లికేషన్ మీద తర్ఫీదు ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ ఉద్యోగుల భద్రతే పరమావధిగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు .క్షేత్ర స్థాయిలో పనిచేయు సిబ్బంది లైన్ పోల్ మీద పనిచేయు ముందు, తరువాత ఫోటోలు , సబ్ స్టేషన్ ఆపరేటర్ ఎల్ సి ఇచ్చేముందు కన్ఫర్మేషన్ సంబధిత ఏ ఈ తో సమన్వయ పరుస్తూ పని చేయు విధముగా అప్ ను అభివృద్ధి చేశామని,అతి త్వరలో ప్రతి పని ఆన్లైన్ లో నమోదు చేసిన తరువాత మాత్రమే పని చేయాలని సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ టెక్ మల్లేశం, డి ఈ ఆపరేషన్ ములుగు పులుసం నాగేశ్వరరావు, ఏ డి ఈ ములుగు వేణుగోపాల్ 5 మండలాల ఏఈ లు, విద్యుతు సిబ్బంది పాల్గొన్నారు.



## అమెరికాలో టాప్ అంకాలజిస్ట్..ఎన్టీఆర్ రిక్వెస్ట్‌తో ఇండియాకు..

# బసవతారకం హాస్పిటల్ ఏర్పాటులో కీలక పాత్ర..

**కృష్ణా జిల్లాలోని మంటాడలో జన్మించిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు స్నేహితుడి సాయంతో అమెరికా వెళ్లి.. టాప్ డాక్టర్‌గా ఎదిగిన వైనం ఎన్టీఆర్ రిక్వెస్ట్‌తో ఇండియాకు వచ్చి బసవతారకం ఏర్పాటులో కీలక పాత్ర**



ప్రపంచ పటంలో భారతదేశ కీర్తిని ఇనుమడింపజేసిన వారిలో.. వైద్య రంగంలో, ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సలో తనదైన ముద్ర వేసిన తెలుగు తేజం డాక్టర్ నోరి దత్తాత్రేయుడు. కృష్ణా జిల్లాలోని ఓ మారుమూల గ్రామంలో పుట్టి, అమెరికాలోని అత్యున్నత వైద్య సంస్థలలో శిఖరాలను అధిరోహించి, మాతృభూమికి సేవ చేయడానికి మళ్లీ వెనక్కి వచ్చిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొద్ది రోజులకు.. 1947 అక్టోబర్ 21న కృష్ణా జిల్లాలోని మంటాడ అనే చిన్న గ్రామంలో నోరి దత్తాత్రేయుడు జన్మించారు. 12 మంది సంతానంలో ఆయన చివరివాడు. ఆయన నాలుగేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోవడంతో తల్లి కష్టపడి చదివించింది. ఆయన బాల్యం, ప్రాథమిక విద్యాభ్యాసం మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో సాగింది. చిన్నప్పటి నుంచే చదువుపై అపారమైన శ్రద్ధ కనబరిచారు. డాక్టర్ కావాలనే బలమైన ఆకాంక్షతో, కష్టపడి చదివి 1965-71 మధ్య కర్నూలు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ఆయన చదువుకు పెద్దమ్మ జొన్నలగడ్డ సుందరమ్మ అందించిన ఆర్థిక సహాయం ఎంతగానో తోడ్పడింది. ఆ తర్వాత హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో 1976లో రేడియోథెరపీలో ఎం.డి పట్టా పొందారు.

**భారత్‌లో తొలి అడుగులు:**

ఎండీ పూర్తి చేయడానికి ముందు, దత్తాత్రేయుడు 1972 నుంచి ఏడాదిపాటు సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో పనిచేశారు. అనంతరం 1973 నుంచి 1976 వరకు హైదరాబాద్‌లోని రేడియం ఇన్‌స్టిట్యూట్ అండ్ క్యాన్సర్ హాస్పిటల్‌లో రెసిడెంట్ డాక్టర్‌గా సేవలందించారు. ఇక్కడే క్యాన్సర్ రోగుల బాధలను దగ్గరగా చూశారు. వారి జీవితాల్లో వెలుగు నింపాలనే తపన ఆయనలో బలపడింది. క్యాన్సర్ చికిత్సలో నూతన విధానాలను అన్వేషించాలనే ఆలోచనకు బీజం పడింది ఇక్కడే.

**అమెరికా ప్రయాణం - కఠోర శ్రమ:**

1976లో, క్యాన్సర్ వైద్యంలో మరింత లోతైన పరిశోధనలు చేయడానికి, నూతన చికిత్సా పద్ధతులు నేర్చుకోవడానికి దత్తాత్రేయుడు అమెరికాకు పయనమయ్యారు. అయితే ఈ ప్రయాణం సులభం కాలేదు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్నేహితుడు వాసిరెడ్డి చంద్రశేఖర్ సహాయంతో.. కేవలం 15 డాలర్లతో అమెరికాలో అడుగుపెట్టారు. కానీ, తన జేబులో ఉన్న 15 డాలర్ల కంటే, గుండెల్లో ఉన్న ఆత్మవిశ్వాసం, ఏదైనా సాధించగలనన్న నమ్మకం.. మిలియన్ డాలర్ల విలువైనదిగా భావించారు. న్యూయార్క్‌లోని ప్రపంచ ప్రఖ్యాత మెమోరియల్ స్లోన్ కెటరింగ్ క్యాన్సర్ సెంటర్ లో చేరారు. అక్కడ తొలి రోజుల్లో రాత్రింబవళ్లు కష్టపడి పనిచేశారు. తన చదువు కోసం తల్లి బంగారు గాజులు అమ్మిందన్న విషయం గుర్తుంచుకుని.. అమెరికాలో వచ్చిన మొదటి జీతంతో బంగారు గాజులు కొని.. స్వదేశానికి వచ్చి తల్లికి బహుమతిగా ఇచ్చి తన కృతజ్ఞతను చాటుకున్నారు.

**వైద్య రంగంలో శిఖరాగ్రానికి:**

డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ముఖ్యంగా 'బ్రాకీథెరపీ' (శరీరం లోపల రేడియేషన్ ఇచ్చే ప్రక్రియ) అనే క్యాన్సర్ చికిత్సా విధానంలో ప్రపంచంలోనే అత్యంత నిష్ణాతులుగా పేరుపొందారు. 1979 నుంచి ఈ విధానాన్ని ఉపయోగిస్తూ, దానిని అభివృద్ధి చేసి, ఎందరో క్యాన్సర్ రోగులకు ప్రాణం పోశారు. రేడియేషన్ అందించడానికి రోబోటిక్ యంత్రాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సాంకేతికత నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంది.

న్యూయార్క్-ప్రెస్బిటేరియన్/క్వీన్స్ ఆసుపత్రిలో రేడియేషన్ అంకాలజీ విభాగానికి ఛైర్మన్‌గా, క్యాన్సర్ సెంటర్‌కు ఎగ్జిక్యూటివ్ వైస్-డైరెక్టర్‌గా, వీల్ కార్నెల్ మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా, ఎగ్జిక్యూటివ్ వైస్-ఛైర్మన్‌గా అత్యున్నత పదవులను చేపట్టారు. 'న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్' వంటి ప్రతిష్టాత్మక పత్రికలు ఆయన్ను ప్రశంసించాయి. వందలాది మంది డాక్టర్లకు శిక్షణ ఇచ్చిన దత్తాత్రేయుడు.. వారిని క్యాన్సర్ నిపుణులుగా తీర్చిదిద్దారు.

**అవార్డులు - గుర్తింపు:**

నోరి దత్తాత్రేయుడు చేసిన సేవలకు గుర్తింపుగా అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు ఆయన్ను వరించాయి. 2015లో పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న ఆయన.. 2014లో అమెరికాలో అత్యున్నత పురస్కారాలలో ఒకటైన 'ఎల్లిస్ ఐలాండ్ మెడల్ ఆఫ్ ఆనర్'ను అందుకున్నారు. క్యాన్సర్ సంరక్షణకు చేసిన సేవలకు గుర్తింపుగా 2017లో లివింగ్ లెజెండ్ ఇన్ క్యాన్సర్ అవార్డు ఆయన్ను వరించింది.

మెమోరియల్ స్లోన్ కెటరింగ్ క్యాన్సర్ సెంటర్ నుంచి 'మోస్ట్ డిస్టింగ్విష్డ్ ఫిజిషియన్ అవార్డు', అమెరికన్ క్యాన్సర్ సొసైటీ నుంచి 'ట్రిబ్యూట్ టు లైఫ్ అవార్డు'తోపాటు.. అమెరికన్ కాలేజ్ ఆఫ్ రేడియాలజీ , అమెరికన్ కాలేజ్ ఆఫ్ రేడియేషన్ ఆంకాలజీ , అమెరికన్ సొసైటీ ఫర్ రేడియేషన్ ఆంకాలజీలలో ఫెలోషిప్‌లు అందుకున్నారు.

**ఎన్టీఆర్ కోరిక మేరకు తిరిగి ఇండియాకు..**

అమెరికాలో ఎంత ఉన్నత స్థాయికి చేరినా, డాక్టర్ నోరి తన మూలాలను మరువలేదు. తన తల్లి పడిన కష్టం, తన దేశ ప్రజలకు సేవ చేయాలన్న తపన ఆయనలో బలంగా ఉండేది. 'ప్రపంచంలో నన్ను గౌరవించని దేశం లేదు అయితే, ఆ గౌరవాలన్నిటినీ నేను అట్లాంటిక్ మహాసముద్రం ఆవలే ఉంచుతాను. ఎందుకంటే, నేను పుట్టి పెరిగిన మంటాడ, విజయవాడ గడ్డపై అడుగుపెట్టడం నాకు అమితమైన సంతోషాన్నిస్తుంది' అంటూ సొంత గడ్డ పట్ల డాక్టర్ నోరి దత్తాత్రేయుడు మమకారం చాటుకున్నారు.

నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కోరిక మేరకు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు భారత్ తిరిగి వచ్చారు. ఎన్టీఆర్ సతీమణి బసవతారకం క్యాన్సర్‌తో బాధపడుతూ మరణించగా.. ఆమె జ్ఞాపకార్థం, క్యాన్సర్ రోగులకు అందుబాటు ధరలో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఒక అత్యాధునిక క్యాన్సర్ ఆసుపత్రిని హైదరాబాద్‌లో స్థాపించాలని ఎన్టీఆర్ గారు సంకల్పించారు.

ఆ సమయంలో అమెరికాలో రేడియేషన్ ఆంకాలజీ రంగంలో డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచారు. ఆసుపత్రి ఏర్పాటు ఆలోచనకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం, మార్గదర్శకత్వం అవసరమని భావించిన ఎన్టీఆర్.. డాక్టర్ నోరిని సంప్రదించారు. ఆసుపత్రి ఏర్పాటులో సహాయం చేయాలని, తన అనుభవాన్ని, పరిజ్ఞానాన్ని అందించాలని ఆయనను కోరారు.

మాతృభూమికి ఏదైనా చేయాలన్న డాక్టర్ నోరి దత్తాత్రేయుడు తపనకు.. ఎన్టీఆర్ అభ్యర్థన తోడు కావడంతో.. బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు పునాదులు పడ్డాయి. కేవలం సలహాలు ఇవ్వడమే కాకుండా, ఆసుపత్రి డిజైన్, పరికరాల ఎంపిక, డాక్టర్ల నియామకం, శిక్షణ, నిర్వహణ వంటి అన్ని విషయాల్లోనూ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు క్రియాశీలక పాత్ర పోషించారు.

అమెరికాలో పని చేస్తూనే.. బసవతారకం ఆసుపత్రి కోసం తరచుగా ఆయన హైదరాబాద్ వచ్చి వెళ్తూ.. ఇక్కడి కార్యక్రమాలను పర్యవేక్షించేవారు, తన అమూల్యమైన సేవలను అందించేవారు. ఆయన ఇప్పటికీ ఆ సంస్థతో అనుబంధం కలిగి ఉన్నారు.

హైదరాబాద్‌లో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించడమే కాకుండా.. భారతదేశంలో, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలలో క్యాన్సర్ కేంద్రాల ఏర్పాటు, చికిత్సా మార్గదర్శకాల రూపకల్పనకు ఆయన ఎంతగానో కృషి చేశారు.

**భార్యది తెలంగాణ..**


నోరి దత్తాత్రేయుడుది కృష్ణా జిల్లా కాగా.. ఆయన భార్యది నిజామాబాద్. గాంధీలో ఇంటర్న్‌గా పని చేసే సమయంలో ఆయనకు సుభద్రతో పెళ్లి జరిగింది. వీరిది పెద్దలు కుదిర్చిన వివాహమే. డాక్టర్ నోరి దత్తాత్రేయుడు సతీమణితోపాటు కుమార్తె కూడా డాక్టరే. ఆయన కుమారుడు అమెరికాలో లాయర్‌గా పని చేస్తున్నారు.

## ఏపీ ప్రభుత్వ సలహాదారుగా..

2025 మార్చిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ నోరి దత్తాత్రేయుణ్ని క్యాన్సర్ వ్యాధుల నివారణ, చికిత్సల విషయంలో ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి నూతన టెక్నాలజీలను ఉపయోగించి రాష్ట్రంలో క్యాన్సర్‌ను నివారించడానికి, రోగులకు అత్యుత్తమ సంరక్షణ అందించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. అంతకు ముందు జగన్ సర్కారు కూడా ఆయన్ను సలహాదారుగా నియమించుకుంది. తన ఆత్మకథ 'మంటాడ టు మాన్‌హాటన్' ద్వారా, తన ఎదుగుదలకు కారణమైన గురువులకు కృతజ్ఞతలు తెలుపుతూ, భారతీయ విద్యా వ్యవస్థ గొప్పదనాన్ని చాటుతూ, క్యాన్సర్ రోగులకు ఆశను, ధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు.

సాధారణ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ, కఠోర శ్రమ, అంకితభావం, ఉన్నతమైన లక్ష్యం ఉంటే ప్రపంచంలో అత్యున్నత శిఖరాలను చేరుకోవచ్చని.. డాక్టర్ నోరి దత్తాత్రేయుడి జీవితం ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది. అదే సమయంలో, మనం ఎంత ఎత్తుకు ఎదిగినా మన మూలాలను, మన సమాజాన్ని మరువకుండా సేవ చేయడమే నిజమైన సార్థకత అని ఆయన జీవితం నుంచి మనం తెలుసుకోవచ్చు.

# ఏపీ హైకోర్టులో పోసాని కృష్ణమురళికి ఊరట



సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట లభించింది. గతవారం ఆంధ్రప్రదేశ్‌లోని సూళ్లూరుపేట పోలీసులు పోసానిపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోసాని హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ నేడు విచారణకు రాగా.. పరిశీలించిన కోర్టు, పోసానిపై తదుపరి చర్యలు చేపట్టవద్దని పోలీసులను ఆదేశించింది. ఈ కేసులో సెక్షన్ 111తో పాటు, ఒక మహిళను అసభ్యంగా చిత్రీకరించారనే ఆరోపణలతో పోసానిపై అదనపు సెక్షన్లు చేర్చడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తమ ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరించారంటూ విచారణ అధికారి మురళీకృష్ణపై సీరియస్ అయింది. ఈ సెక్షన్లు ఎలా వర్తిస్తాయని నిలదీసింది. మురళీకృష్ణకు ఫామ్ 1 నోటీసు జారీ చేసి, రిప్లై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. కేసు తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.

## పోలీసులకు జగన్ క్షమాపణ చెప్పాలి



పోలీసులపై మాజీ సీఎం జగన్ హేయమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆక్షేపించారు. పోలీసు శాఖలో పని చేసే వేలాది మంది మహిళల మనోభావాల్ని కించపరచడమేనని, పోలీసు శాఖకు ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం పాలడుగులో గురువారం 'పల్లెకు పోదాం చలో' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలతో కలసి ఆరోగ్యకేంద్రం, సచివాలయాలు, ఆలయాలను పురందేశ్వరి సందర్శించారు. అనంతరం గ్రామస్తులతో రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ విద్వేషం, విధ్వంసం మినహా రాష్ట్ర అభివృద్ధికి జగన్ చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రస్తుతం డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి పరుగులు పెడుతోందని చెప్పారు. తాజాగా కేంద్రం అమరావతికి రూ.4,285 కోట్లు ఇవ్వడంతోపాటు తిరుపతి-కాట్పాడి రైల్వేలైన్ అభివృద్ధికి 1331 కోట్లు మంజూరు చేసిందన్నారు. రొయ్యలు, చేపల ఎగుమతులకు సంబంధించి అమెరికాతో ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంప్రదింపులు జరపడంతో సుంకాల పెంపు 90రోజులు వాయిదా పడిందన్నారు.

## మేం చిటికేస్తే రోడ్డుపై తిరగలేరు

'టీడీపీ నాయకుల తలలు తీస్తామని మాజీ మంత్రి కారుమూరి అంటున్నారు. మేము ఒక చిటికె వేస్తే రాష్ట్రంలో ఒక్క వైసీపీ నాయకుడూ రోడ్డుపై తిరగలేడు. మా సీఎం ప్రజాస్వామ్యబద్ధంగా వెళుతున్నారు. అందుకే ఊరుకున్నాం' అని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రంలో మద్యం డిపోను మంత్రి సవితతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. అనంతపురం శివారులోని సోములదొడ్డి వద్ద ఐఎంఎఫ్ఎల్ గోడౌన్‌ను ప్రారంభించారు. ఈ రెండు చోట్లా మంత్రి మీడియాతో మాట్లాడారు. పాపిరెడ్డిపల్లి పర్యటనలో పోలీసులపై జగన్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. 'పోలీసులను బట్టలూడదీసి కొడతానంటున్నావ్. ఈరోజు నువ్వు బట్టలు వేసుకుని తిరుగుతున్నావంటే అందుకు పోలీసులే కారణమని మరచిపోవద్దు. పోలీసుల్లో మహిళలు కూడా ఉన్నారు. వారిని కూడా అవమానించిన జగన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి' అని అన్నారు. పరామర్శకు సైతం జనాలకు డబ్బులిచ్చి పిలిపించి, అరాచకానికి పాల్పడ్డారని విమర్శించారు. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం స్కాంను బయటకు తీస్తున్నామని, ఇటీవలే సిట్ దర్యాప్తునకు ఆదేశించామని తెలిపారు.



## జగన్ నుంచే ప్రజలకు భద్రత కావాలి



అమరావతి : 'నేర స్వభావం ఉన్న వ్యక్తి రాజకీయాల్లో ఉంటే ఎవరికి భద్రత కావాలి? భద్రత కావాల్సింది జగన్‌కు కాదు. జగన్ నుంచి రాష్ట్రానికి.. ప్రజలకు భద్రత కావాలి' అని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. జగన్ భద్రతపై బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై ఆయన గురువారం సచివాయలంలో పైవిధంగా స్పందించారు. సీఎం చంద్రబాబు జెడ్ ప్లస్ కేటగిరీలో ఉన్నా నామమాత్రపు భద్రతతో పర్యటనలకు వెళ్తున్నారని, జగన్‌కు 1100 మంది పోలీసులతో భద్రత కల్పించినా సరిపోలేదనడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ వచ్చిన హెలికాప్టర్ వద్దే 250 మంది పోలీసులు ఉన్నారని, అయినా భద్రత లేదనడం ఏమిటన్నారు.

## జగన్ భద్రతపై కేంద్రానికి లేఖ రాశాం

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. గురువారం విశాఖలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామగిరిలో హత్యకు గురైన వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ వెళితే ప్రభుత్వం కనీస భద్రతా ఏర్పాట్లు చేయలేదన్నారు. జగన్ భద్రతపై తమకు ఆందోళనగా ఉందని, ఈ విషయమై కేంద్రానికి లేఖ రాశామని, స్వయంగా ప్రధానిని కలిసి వివరిస్తామన్నారు. రాజకీయ నేతలపై మాట్లాడడం పోలీసులకు ఫ్యాషన్ అయిపోయిందన్నారు.



## చింతగట్టు సబ్ పరిధి లో హాసన్ పర్తి టౌన్ మరియు పెంబర్తి బావుల కర్టెంట్ సరఫరా నిలిపివేత

హాసన్ పర్తి ,ఏప్రిల్ 10(క్రాంతిన్యూస్ ):హాసన్ పర్తి రోడ్ పక్కన 11కేఈ విద్యుత్ తీగలకు చెట్లు తాగడం వల్ల విద్యుత్ అంతరాయం కలుగుతుంది కావున విద్యుత్ అంతరాయం కలుగ కుంట చెట్లను కొట్టడానికి తేదీ11 ఉదయం 6నుంచి 11 గంటల వరకు మరియు 12 రెండవ శనివారం కావున సబ్ స్టేషన్ మెంటనెన్ చేయడం శనివారం రోజున కూడా చెట్లను నరకడం జరుగుతుంది6నుంచి 11వరకు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించగలరు హాసన్ పర్తి విద్యుత్ ఏ ఈ శిరీష్ కుమార్ తెలిపారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆది



కోనరావుపేట,10 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో గత సీజన్లో ఐకేపీ సెంటర్ లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించడానికి వచ్చినప్పుడు కొనుగోలు కేంద్రంలో లైట్లు లేక రాత్రి పూట ఇబ్బంది అవుతుందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి ఒక ట్రాన్స్ఫార్మర్ తో పాటు అక్కడికి అవసరం అయినా స్థంబాలకు నిధులు మంజూరు చేయడం జరిగింది. నిధులు మంజూరు చేసిన పనులు పూర్తి కాలేవని తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి 2రోజులలో పనులు పూర్తి చేయాలనీ ఆదేశాలు జారి చేశారు. ఆయన ఆదేశాల మేరకు గురువారం రోజు పనులు పూర్తి చేయడం జరిగింది. నిధులు మంజూరు చేసి పనులు పూర్తి అయ్యేలా కృషి చేసిన వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి కోనరావుపేట రైతులు నాయకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేద్దాం....

**ఏప్రిల్ 13వ తేదీన రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో జరగబోయే ముగింపు సభను విజయవంతం చేద్దాం...**

**స్వేరో స్టూడెంట్స్ యూనియన్ (ఎస్ ఎస్ యు) హనుమకొండ జిల్లా అధ్యక్షులు... ఎల్తూరి సాయికుమార్ స్వేరో...**

హనుమకొండ ,ఏప్రిల్ 10(క్రాంతిన్యూస్ ): స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ ఈరోజు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు ఏప్రిల్ 13న తేదీన జరగబోయే భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేయాలని అన్నారు. భయ విమోచన దినోత్సవం... భయాన్ని దహించు జ్ఞానాన్ని పెంచు.. భయ నిర్మూలనకై అభయం... దేశ చరిత్రలో ప్రజా సంక్షేమానికై డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ ఆదేశించిన మార్గంలో పయనిస్తూ విద్యార్థుల కోసం నిరుద్యోగుల కోసం మరియు అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక కార్యక్రమాలను కొనసాగిస్తూనే జ్ఞాన సమాజమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక నెట్వర్క్ స్వేరోస్ అని ఎల్తూరి సాయికుమార్ స్వేరో అన్నారు... రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని ఎక్స్ రోడ్డు వద్ద ఏప్రిల్ 13 సాయంత్రం 6 గంటలకు జరగబోయే భీమ్ దీక్ష బయ విమోచన దినోత్సవం ముగింపు సభను విద్యార్థులు మరియు నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.. ప్రజలందరూ భయాలను వీడి సాధించాల్సిన గమ్యాలను లక్ష్యాలను చేర్చుటకు సంసిద్ధం అవుతూ జ్ఞానవంతమైన సభను ప్రతి ఒక్కరూ బాధ్యతతో వెళ్దాం.. భయాన్ని నిర్మూలిద్దాం... అనుకున్న లక్ష్యాలను చేరుకున్నాం.. ఈ కార్యక్రమంలో రత్నాకర్, సాత్విక్, తానేష్, మహేష్, విజయ్, గణేష్, సురేష్ , వినయ్ ,మోజేష్ ,సతీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు...




# రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఉచితంగా సన్నబియ్యం

**మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ శాంతి, ఉప మేయర్ శ్రీనివాస్ , శ్రీకాంత్ యాదవ్**

జవహర్ నగర్, ,ఏప్రిల్ 10(క్రాంతిన్యూస్ ):రాష్ట్రంలోని ప్రతి నిరుపేద సన్నబియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన నేపథ్యంలో ఒక లబ్ధిదారుడి ఇంట్లో ఆ కుటుంబ సభ్యులతో కలిసి టిపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ స్వయంగా సహపంక్తి భోజనం చేశారు.జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సన్నబియ్యం లబ్దిదారుడు రమణయ్య ఇంట్లో టిపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ ,

రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఎ ఫహీం ,మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ,మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ ,మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్త , మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,పలువురు మాజీ కార్పొరేటర్ల,పలువురు నాయకులుతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యులను వివరాలు అడిగారు.దొడ్డు బియ్యం పంపిణీ చేసినపుడు అసలు వాటిని తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని చెప్పిన లబ్ధిదారులు ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు. 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంట్,రూ. 500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందుతున్నాయా అని సంక్షేమ పథకాల గురించి వజ్రేష్ యాదవ్ వారి నుంచి ఆరా తీశారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల తమకు ఎంతో ఉపయోగపడుతుందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.





# శ్రీ రేణుక ఎల్లమ్మ టెండర్ ఆదాయం 12,89,000




హుస్నాబాద్ ,ఏప్రిల్ 10(క్రాంతిన్యూస్ ):దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని గురువారం రోజున దేవాలయ ముఖమండపం నందు వేలములు నిర్వహించారు. ఈ సందర్భంగా 1 పూజా ద్రవ్యములు టెంకాయలు అమ్ముకొనుట 323000 మరియు 2 చీరలు కనుములు ప్రోగు చేసుకొని అమ్ముకొనుట 318000 మరియు జాతర తర్వాత10 నెలల వేలం కొబ్బరికాయలు అమ్ముకొనుట వస్త్రములు ప్రోగు చేసుకొని అమ్ముకొనుట 356000 మరియు మిశ్రమ బియ్యం ప్రోగు చేసుకొనుట192000 మరియు పచ్చి కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొనుట 100000 వ్యయం వేళములు పారిశుద్ధ్యం 40000 మరియు ఎలక్ట్రికల్ డెకరేషన్ 69000 మరియు కేటరింగ్ ఒక టి టిఫిన్ భోజనం 80 రూపాయలు తడకల పందిర్లు 5 వేల ఫీట్లు క్యూలైన్లు 30000 రూపాయలు కాగా లడ్డు పులిహోర ప్రసాదముల వేళము వేలము పాటదారులు రానందున వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ పి విజయలక్ష్మి పర్యవేక్షణలో వేలం జరిగినదన్నారు.ఈవో కిషన్ రావు మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ మాజీ ధర్మకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆహారాన్ని భుజించే ముందు శుభ్రత పాటించాలి

**-హాజిరా, సీడీపీఓ**



వనపర్తి,10 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): గర్భిణీలు ఆహార విషయంలో జాగ్రత్త పాటించి, ఆహారానికి ముందు తప్పకుండా శుభ్రత పాటించాలనీ సీడీపీవో హాజీరా అన్నారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పిర్లగుట్ట 1వ అంగన్వాడి కేంద్రంలో హ్యాండ్ వాష్ కార్యక్రమం మరియు స్త్రీలు గర్భిణీలు వున్నపుడు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి వనపర్తి సీడీపీఓ హాజీరా బాలింతలకు వివరించారు.చిన్నపిల్లలతో భోజన సమయంలో అంగన్వాడి చిన్నపిల్లలకు,గర్భవతులకు అవగాహన కల్పించారు.వారు మాట్లాడుతూ మనం తీసుకునే ప్రతి ఆహారం వారి వ్యక్తిగత పరిశుభ్రత హ్యాండ్ వాష్ తదితర అంశాలపై పూర్తి శ్రద్ధ కనబరచాలని వారు సూచించారు. మనం తీసుకునే ఆహారం పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పై కూడా ప్రత్యేక శ్రద్ధతో ఉండాలని అన్నారు. గర్భిణీలు ఆహార విషయంలో చాలా జాగ్రత్తలు పాటించి, జంక్ ఫుడ్ తీసుకోవద్దని సిడిపిఓ హజీరా అన్నారు. తృణధాన్యాలైన కొర్రలు, సజ్జలు తీసుకోవడం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ పెరుగుతుందని తెలిపారు. అనంతరం చిన్నారులకు,గర్భిణీలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అంగన్వాడీ టీచర్ రామచంద్రమ్మ, ఆయా ఉమాబాయి,గర్భిణీలు, అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడే వారిని నిర్బంధించడం ద్వారా ప్రజా ఉద్యమాలు ఆపలేరు

**ఎన్.బి.ఎమ్.ఐ మేడ్చల్ మల్కాజిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ అరెస్ట్**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ,ఏప్రిల్ 10(క్రాంతిన్యూస్ ):తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ముట్టడికి ఎన్.బి.ఎం.ఐ (నేషనల్ బంజారా మిషన్ ఇండియా) రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ నాయక్ పిలుపునిచ్చారు. గిరిజన బంజారా సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులకు మంత్రి పదవి కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిరి జిల్లా ఎన్.బి.ఎం.ఐ అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ ఈరోజు అసెంబ్లీ ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా, తెల్లవారుజామున కీసర మండలం అహమదగూడలోని తన నివాసంలో ముందస్తుగా అరెస్టు అయ్యారు. అతడిని కీసర పోలీస్ స్టేషన్కు తరలించారు.బంజారా వర్గం డిమాండ్లు బంజారా సామాజిక వర్గం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల జనాభాను కలిగి ఉంది. అయినప్పటికీ, ఈ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించకపోవడం అన్యాయమని రవి రాజ్ రాథోడ్ తెలిపారు.

మంత్రివర్గంలో బంజారా వర్గానికి చెందిన శాసనసభ్యులకు స్థానం ఇవ్వకపోతే మా పోరాటం ఆగదు. రానున్న రోజుల్లో ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తాం, అని ఆయన హెచ్చరించారు.

# ఆరోగ్య క్రాంతి

శుక్రవారం 11 ఏప్రిల్ 2025

epaper.krtvnews.com


## మామిడి పండ్లతో కలిగే లాభాలు తెలిస్తే విడిచిపెట్టకుండా తింటారు..!

హెల్త్ న్యూస్, ఏప్రిల్ 10(క్రాంతిన్యూస్ ):సీజనల్ గా మనకు అనేక రకాల పండ్లు లభిస్తుంటాయి. వేసవి కాలంలోనూ మనకు పలు రకాల పండ్లు అందుబాటులో ఉంటాయి. వాటిల్లో మామిడి పండ్లు చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. ఈ పండ్లు సీజన్‌లో విరివిగా అందుబాటులో ఉంటాయి. జూలై నెల వరకు మామిడి పండ్లను ప్రజలు తింటూనే ఉంటారు. మామిడి పండ్లలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. మామిడి పండ్లలో అనేక రకాల వెరైటీలు ఉంటాయి. కొందరు రసాలు అంటే ఇష్టపడతారు. కొందరికి కోత మామిడి పండ్లు ఇష్టం. ఆలా భిన్న రకాల రుచులను కలిగి ఉంటారు. మామిడి పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడమే కాదు చర్మాన్ని సంరక్షిస్తుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి సమస్యలు ఉన్నవారు మామిడి పండ్లను తింటే మేలు జరుగుతుంది.



### క్యాన్సర్ రాకుండా..

మామిడి పండ్లలో విటమిన్ సి కూడా అధికంగానే ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో వ్యాధులు, ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. అలాగే విటమిన్ సి వల్ల మన శరీరం కొల్లాజెన్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. మామిడి పండ్లను తరచూ తింటే వాటిల్లో ఉండే ఫినోలిక్ సమ్మేళనాలు పేగులు, రొమ్ము, ప్రోస్టేట్, ల్యుకేమియా వంటి క్యాన్సర్‌లు రాకుండా చూస్తాయి.

### పోషకాలు అధికం..

100 గ్రాముల మామిడి పండ్లను తింటే సుమారుగా 70 క్యాలరీల శక్తి లభిస్తుంది. 17 గ్రాముల పిండి పదార్థాలు, 445 మైక్రో గ్రాముల బీటా కెరోటిన్, 765 మైక్రో గ్రాముల విటమిన్ ఎ, 1.12 మైక్రో గ్రాముల విటమిన్ ఇ, 4.2 మైక్రో గ్రాముల విటమిన్ కె, 156 మిల్లీగ్రాముల పొటాషియం, 0.5 గ్రాముల ప్రోటీన్లు, 27.7 మిల్లీగ్రాముల విటమిన్ సి, 1.8 గ్రాముల పీచు లభిస్తాయి. మామిడి పండ్లలో ఫైటో కెమికల్స్ పాలిఫినాల్స్, 17 రకాల అమైనో ఆమ్లాలు ఉంటాయి. మామిడి పండ్లలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీ తగ్గేలా చేస్తుంది. హైబీపీ ఉన్నవారు మామిడి పండ్లను తింటే మేలు జరుగుతుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది.

### పురుషులకు మేలు..

మామిడి పండ్లను తింటే పురుషుల్లో వీర్యం అధికంగా ఉత్పత్తి అవుతుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. మామిడి పండ్లను పాలతో కలిపి తీసుకుంట శరీరానికి బలం కలుగుతుంది. సన్నగా ఉన్నవారు బరువు పెరుగుతారు. మామిడి పండ్లలో ఉంటే యాంటీ ఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులను తొలగిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. మామిడి పండ్లతో ఫేస్ ప్యాక్‌లను తయారు చేసి ఉపయోగించవచ్చు. దీంతో ముఖం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. అయితే మామిడి పండ్లతో లాభాలు ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ ఈ పండ్లను అతిగా తినకూడదు. తింటే విరేచనాలు అయ్యి శరీరంలో వేడి పెరిగే అవకాశం ఉంటుంది. కనుక ఈ పండ్లను మోతాదులోనే తినాలి.

## రోజూ పచ్చి కొబ్బరిని తినడం అలవాటు చేసుకోండి.. ఎందుకంటే..?

హెల్త్ న్యూస్, ఏప్రిల్ 10(క్రాంతిన్యూస్ ): పూజలు లేదా ఇతర శుభ కార్యాలు జరిగినప్పుడు హిందువులు కొబ్బరికాయలను కొడుతుంటారు. ఆ తరువాత వాటిని నైవేద్యంగా పెట్టి తమ కోరికలను నెరవేర్చమని కోరుకుంటారు. అలాగే చాలా మంది ఇలాంటి కార్యక్రమాలకు కొబ్బరికాయలను ఉపయోగించకపోయినా తరచూ వంటల్లో మాత్రం కొబ్బరిని వేస్తుంటారు. కొందరు పచ్చి కొబ్బరిని వంటల్లో వేస్తే కొందరు ఎండు కొబ్బరిని వేస్తారు. కొబ్బరి వేస్తే వంటలకు మంచి రుచి, వాసన వస్తాయి. అయితే ఆరోగ్యపరంగా కొబ్బరి మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. కొబ్బరిని రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



### జీర్ణ సమస్యలకు..

జీర్ణ సమస్యలతో బాధపడేవారికి కొబ్బరి ఔషధంగా పనిచేస్తుంది. రోజూ ఒక చిన్న పచ్చి కొబ్బరి ముక్కను కాస్త బెల్లంతో కలిపి రాత్రి పూట భోజనం చేసిన అనంతరం తింటుండాలి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. మలబద్దకం తగ్గుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్ సమస్య నుంచి బయట పడవచ్చు. కొబ్బరిలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. రోజూ కొబ్బరిని తినలేకపోతే రాత్రి పూట నిద్రకు ముందు ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను సేవించవచ్చు. ఇది కూడా జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

### వేడి తగ్గేందుకు..

విరేచనాలు అయినప్పుడు కొబ్బరిని తింటే ఆ సమస్య నుంచి బయట పడవచ్చు. జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కొబ్బరిలో పొటాషియం అధికంగా ఉంటుంది. ముఖ్యంగా పచ్చి కొబ్బరిలో ఇది కాస్త ఎక్కువగానే ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్త ప్రసరణ సరిగ్గా అయ్యేలా చూస్తుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. పచ్చి కొబ్బరిని వేసవిలో తింటే శరీరం చల్లగా ఉంటుంది. శరీరంలోని వేడి పోతుంది. కొబ్బరి మన శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి పచ్చి కొబ్బరిని వేసవిలో తినాలి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఎండ దెబ్బ నుంచి సురక్షితంగా ఉండవచ్చు.


### మూత్రాశయ సమస్యలకు..

వేసవిలో చెమట కాయలు అధికంగా అవుతుంటాయి. అలాగే కొందరికి విపరీతంగా చెమట వచ్చి శరీరం దుర్వాసనగా ఉంటుంది. అలాంటి వారు కొబ్బరిని తింటుంటే ఫలితం ఉంటుంది. లేదా కొబ్బరి నీళ్లను కాస్త నీటిలో వేసి కలిపి ఆ నీటితో స్నానం చేస్తున్నా సమస్యలు తగ్గుతాయి. పొట్టలో నులి పురుగుల సమస్య ఉన్నవారు రోజూ కొబ్బరిని తింటుంటే ఫలితం ఉంటుంది. జీర్ణాశయం శుభ్రంగా ఉంటుంది. మూత్రాశయ సమస్యలు ఉన్నవారు రోజూ కొబ్బరిని తింటున్నా లేదా కొబ్బరి నీళ్లను తాగుతున్నా ఆ సమస్య నుంచి బయట పడవచ్చు. కొబ్బరిలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ పంగల్, యాంటీ వైరల్ గుణాలు మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లకు కారణం అయ్యే క్రిములను నిర్మూలిస్తాయి. దీంతో ఇన్‌ఫెక్షన్ తగ్గుతుంది. అలాగే కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. కిడ్నీ స్టోన్స్ కరిగిపోతాయి. ఇలా కొబ్బరిని రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు.

## డయాబెటిక్ పేషెంట్లు ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ ఆకులు తింటే ఎంత మంచిదో తెలుసా?

హెల్త్ న్యూస్, ఏప్రిల్ 10(క్రాంతిన్యూస్): షుగర్ ని కంట్రోల్ చేయడానికి సహాయపడే ఆహారాల్లో కరివేపాకు ఒకటి. కరివేపాకులో ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తాయి. ఈ సమ్మేళనాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడానికి, చక్కెర స్థాయిని నియంత్రించడానికి సహాయపడతాయి.

మధుమేహం ఉన్నవారికి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. కరివేపాకు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆరోగ్యకరమైన లిపిడ్ ప్రొఫైల్‌ను నిర్వహించడానికి, గుండె సంబంధిత వ్యాధులను తగ్గించడానికి కరివేపాకు సహాయపడుతుంది. షుగర్ పేషెంట్లు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కరివేపాకు నమలడం వల్ల బరువు తగ్గవచ్చు.



కరివేపాకులో జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడే యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవన్నీ పొట్టను శుభ్రంగా ఉంచడంలో ఇవి సహాయపడతాయి. అజీర్ణం, గ్యాస్, పొట్ట సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది.

కరివేపాకులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల కరివేపాకు ఆకులు నమిలి తినడం వల్ల బాడీ డీటాక్సీ ఫై అవుతుంది. ఇది మొత్తం శరీరానికి చాలా మంచిది. మనం తినే జంక్ ఫుడ్, అన్‌హెల్దీ లైఫ్‌స్టైల్ కారణంగా బాడీలో టాక్సిన్స్ పెరిగిపోతాయి. కరివేపాకు తినడం వల్ల ఆ టాక్సిన్స్ అన్నీ బయటకు వెళ్లిపోతాయి.

కరివేపాకును ఖాళీ కడుపుతో తింటే చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్లో ఉంటుంది. దీంతో గుండె సంబంధిత వ్యాధులను తగ్గించుకోవచ్చు. అంతేకాదు.. కరివేపాకులో విటమిన్ ఎ పుష్కలంగా ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులోని బీటా కెరోటిన్ క్యాటరాక్ట్, ఇతర కంటి సమస్యలను నివారిస్తుంది. అంతేకాదు..కరివేపాకులోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ఇది వృద్ధాప్యాన్ని నివారించడంతోపాటు.. ముడతలు, ఇతర చర్మ సమస్యలను నయం చేస్తుంది.

## అతడికి కాస్త మర్యాద నేర్పండి..
## చీప్ జోకులు వద్దు: సెహ్వాగ్‌పై ఫ్యాన్స్ ఫైర్

స్పోర్ట్స్‌న్యూస్,ఏప్రిల్10(క్రాంతిన్యూస్ ):టీమిండియా మాజీ క్రికెటర్ వీరేందర్ సెహ్వాగ్ వివాదంలో చిక్కుకున్నాడు. ఐపీఎల్-2025 కామెంట్రీ



సందర్భంగా 'జాట్' సామాజిక వర్గాన్ని ఉద్దేశించి అతడు చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. ఈ నేపథ్యంలో అభిమానులు సైతం వీరూ భాయ్‌పై మండిపడుతున్నారు.

సెహ్వాగ్ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు ఊహించలేదని... ఇప్పటికైనా తన తప్పిదాన్ని గుర్తించి వెంటనే క్షమాపణ చెప్పాలని సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు. కాగా మార్చి 22న మొదలైన ఐపీఎల్-2025 సీజన్‌లో హర్యాన్వీ కామెంటేటర్‌ల జాబితాలో సెహ్వాగ్‌కు కూడా స్థానం దక్కింది.

తనదైన శైలిలో మ్యాచ్ ఫలితాలు, ఆటగాళ్లు, జట్ల ఆటతీరును విశ్లేషిస్తూ చణుకులు విసిరే వీరూ భాయ్.. ఈసారి మాత్రం కాస్త శ్రుతిమించాడు. కోల్‌కతా నైట్ రైడర్స్- లక్నో సూపర్ జెయింట్స్ మధ్య మంగళవారం నాటి మ్యాచ్ సందర్భంగా సెహ్వాగ్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు.

అంత గొప్పగా ఏమీ పనిచేయవు

"ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్తాన్‌లలో నివసించే జాట్లు భిన్నంగా ఉంటారు. వారి భాష కూడా వేరుగా ఉంటుంది. అయితే, అందరూ జాట్లే. అందరి మెదళ్లు అంత గొప్పగా ఏమీ పనిచేయవు" అని సెహ్వాగ్ వ్యాఖ్యానించాడు.

కాగా సెహ్వాగ్ కూడా జాట్ సామాజిక వర్గానికి చెందినవాడే అభిప్రాయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తన వర్గం గురించి తానే హాస్యం పండించేందుకు చేసిన ప్రయత్నం కాస్తా వికటించి.. విమర్శలు, వివాదానికి దారితీసింది.

ఎవరైనా అతడికి కాస్త మర్యాద నేర్పించండి

సెహ్వాగ్ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో.. "వయసు మీద పడుతుంటే హుందాగా వ్యవహరించాల్సింది పోయి.. మరీ ఇలా చీప్ జోకులు వేస్తూ దిగజారిపోవాలా? ఎవరైనా అతడికి కాస్త మర్యాద నేర్పించండి. సొంత సామాజిక వర్గం పట్ల చులకన భావం ఎందుకు?

నిజానికి మీకే కాస్త బుర్ర తక్కువ. అందుకే ఇలాంటి తలతిక్క జోకులు వేస్తున్నారు. జాట్ల గురించి మాట్లాడే అర్హత మీకు లేదు" అని నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. అయితే, సెహ్వాగ్ మాత్రం ఇంత వరకు తన వ్యాఖ్యలపై స్పందించలేదు.

విధ్వంసకర ఓపెనర్‌గా

కాగా టీమిండియా విధ్వంసకర ఓపెనర్‌గా పేరొందిన వీరేందర్ సెహ్వాగ్ 2015లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. భారత్ తరఫున మొత్తంగా 431 ఇన్నింగ్స్‌లో కలిపి 16892 పరుగులు సాధించాడు. 2007లో టీ20 ప్రపంచకప్, 2011లో వన్డే వరల్డ్‌కప్ గెలిచిన జట్లలో వీరూ సభ్యుడు. రిటైర్మెంట్ తర్వాత ఐపీఎల్‌లో ఆడిన 46 ఏళ్ల ఈ ఢిల్లీ బ్యాటర్.. ప్రస్తుతం కామెంటేటర్‌గా కొనసాగుతున్నాడు.

## సింధు శుభారంభం

స్పోర్ట్స్ న్యూస్, ఏప్రిల్ 10(క్రాంతిన్యూస్ ):భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ఆసియా బ్యాడ్మింటన్ వ్యక్తిగత చాంపియన్‌షిప్‌లో శుభారంభం చేసింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 17వ ర్యాంకర్ సింధు 21-15, 21-19తో ప్రపంచ 36వ ర్యాంకర్ ఎస్తర్ నురుమి వార్డోయో (ఇండోనేసియా)పై



గెలిచింది. 44 నిమిషాల పాటు సాగిన పోరులో వరుస గేమ్‌ల్లో విజృంభించిన సింధు... 19 ఏళ్ల ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. గురువారం జరగనున్న ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ నాలుగో ర్యాంకర్ అకానె యామగుచి (జపాన్)తో సింధు తలపడుతుంది. ముఖాముఖి రికార్డులో సింధు 14-11తో యామగుచిపై ఆధిక్యంలో ఉంది. ఇతర మ్యాచ్‌ల్లో ఆకర్షి కశ్యప్, అనుపమ, మాళవిక ఓటమి పాలై ఇంటిదారి పట్టారు. ఆకర్షి 13-21, 7-21తో ప్రపంచ మూడో ర్యాంకర్ హాన్ యూ (చైనా) చేతిలో... అనుపమ 13-21, 14-21తో ప్రపంచ 13వ ర్యాంకర్ రచనోక్ ఇంతనోన్ (థాయ్‌లాండ్) చేతిలో... మాళవిక 14-21, 8-21తో గావ్ ఫెంగ్ జై (చైనా) చేతిలో ఓడారు.

ప్రిక్వార్టర్స్‌లో కిరణ్, ప్రియాన్షు...

పురుషుల సింగిల్స్‌లో భారత స్టార్ ఆటగాళ్లు లక్ష్యసేన్, హెచ్ఎస్ ప్రణయ్ తొలి రౌండ్‌లోనే పరాజయం పాలవగా... కిరణ్ జార్జి, ప్రియాన్షు రజావత్ ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరారు. తొలి రౌండ్‌లో లక్ష్యసేన్ 18-21, 10-21తో లీ చయ్ హౌ (చైనీస్ తైపీ) చేతిలో... ప్రణయ్ 16-21, 21-12, 11-21తో జూ గువాంగ్ లూ (చైనా) చేతిలో పరాజయం పాలయ్యారు. కిరణ్ జార్జి 21-16, 21-8తో దిమిత్రి పనారిన్ (కజకిస్తాన్)పై, ప్రియాన్షు 20-22, 21-12, 21-10తో వాంగ్‌చరోయెన్ (థాయ్‌లాండ్)పై విజయం సాధించారు.

మహిళల డబుల్స్‌లో ప్రియా-శ్రుతి మిశ్రా జోడీ 11-21, 13-21తో షు యెన్ సంగ్-చైన్ హుయి యూ (చైనా) జంట చేతిలో ఓడింది. పురుషుల డబుల్స్‌లో హరిహరన్-రూబన్ ద్వయం 21-3, 21-12తో మధుక దులంజన-లహిరు వీరసింఘే (శ్రీలంక) జోడీపై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించగా... పృథ్వీ-సాయి ప్రతీక్ జంట 19-21, 12-21తో చై సియాంగ్ చైవాంగ్ చీ లిన్ (చైనా) ద్వయం చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది.

## 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్..
## ఆరు జట్లతో టీ20 ఫార్మాట్

స్పోర్ట్స్ న్యూస్, ఏప్రిల్ 10(క్రాంతిన్యూస్ ): 2028 సంవత్సరంలో లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్స్ క్రీడల్లో .. క్రికెట్‌ను ప్రవేశపెడుతున్నారు. ఆ మెగా ఈవెంట్‌లో మహిళల, పురుషులకు చెందిన ఆరేసి జట్లు పాల్గొననున్నాయి. దీన్ని ఒలింపిక్ కమిటీ బుధవారం కన్ఫర్మ్ చేసింది. దాదాపు శతాబ్ధం కాలం నుంచి ఒలింపిక్స్‌లో క్రికెట్ లేదు. చివరిసారి 1900వ సంవత్సరంలో పారిస్‌లో జరిగిన క్రీడల్లో క్రికెట్ ఆడారు. అప్పుడు బ్రిటన్, ఫ్రాన్స్ జట్ల మధ్య రెండు రోజుల మ్యాచ్ జరిగింది.





టీ20 ఫార్మాట్‌లో ఆరు జట్లతో క్రికెట్ ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహిళల, పురుషుల విభాగాల్లో క్రికెట్ ఆడనున్నారు. ప్రతి విభాగంలోనూ 90 మంది అథ్లెట్ల కోటాను నిర్ధారించారు. ప్రతి జట్టు 15 మంది సభ్యుల బృందాన్ని ప్రకటించే అవకాశం ఉంది. అంతర్జాతీయ క్రికెట్ మండలిలో మొత్తం 12 పూర్తి సభ్యత జట్లు ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్థాన్, సౌతాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీ, జింబాబ్వే దేశాలు ఉన్నాయి. వీటితో పాటు 94 అసోసియేట్ సభ్య దేశాలు ఉన్నాయి.

ప్రస్తుతం టీ20 ఫార్మాట్‌లో పురుషుల విభాగంలో ఇండియా, మహిళల విభాగంలో న్యూజిలాండ్ ప్రపంచ విజేతలుగా ఉన్నాయి. ఈవెంట్ ప్రోగ్రామ్‌ను, అథ్లెట్ కోటాను .. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ బోర్డు ఆమోదం తెలికింది. లాస్ ఏంజిల్స్‌లో జరిగే క్రీడల్లో కొత్తగా అయిదు ఆటలకు అవకాశం కల్పించారు. క్రికెట్‌తో పాటు బేస్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోసీ, స్క్వాష్‌లకు అవకాశం ఇచ్చినట్లు చెప్పారు. క్రికెట్ మ్యాచ్‌లు జరిగే వేదికలను ఇంకా కన్ఫర్మ్ చేయలేదు. ఒలింపిక్స్ సమీపిస్తున్న సమయలో షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు చెప్పారు.

## సంజూ శాంసన్‌కు
## 24 లక్షల జరిమానా..

స్పోర్ట్స్ న్యూస్, ఏప్రిల్ 10(క్రాంతిన్యూస్ ): రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ కు 24 లక్షల జరిమానా వేశారు. ఐపీఎల్‌లో బుధవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేటు కారణంగా ఆ ఫైన్ విధించారు. ఆ మ్యాచ్‌లో రాజస్తాన్ జట్టు 58 రన్స్ తేడాతో ఓడిపోయింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన నేపథ్యంలో ఆ జట్టుకు జరిమానా విధించారు. ఈ యేడాది ఐపీఎల్‌లో రెండోసారి ఆర్ఆర్ జట్టు స్లో ఓవర్ రేటుతో బౌలింగ్ చేసింది.



చెన్నైతో జరిగిన మ్యాచ్ లో.. ఆర్ఆర్ స్టాండ్ ఇన్ కెప్టెన్ రియాన్ పరాగ్‌కు ఫైన్ పడ్డ విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో అతనికి 12 లక్షల ఫైన్ వేశారు. జట్టులోని ఇతర ఆటగాళ్లు, ఇంపాక్ట్ ప్లేయర్లకు ఆరు లక్షలు లేదా 25 శాతం మ్యాచ్ ఫీజులో కోత విధించనున్నారు. బ్యాటింగ్ , బౌలింగ్‌లో కొన్ని లోపాలు ఉన్నట్లు మ్యాచ్ ముగిసిన తర్వాత శాంసన్ తెలిపాడు. బౌలింగ్ టైంలో సుమారు 20 రన్స్ అదనంగా ఇచ్చినట్లు పేర్కొన్నాడు.

తొలుత సాయి సుదర్శన్ (53 బంతుల్లో 82, 8ఫోర్లు, 3సిక్స్‌లు) అర్ధసెంచరీకి తోడు బట్లర్ (36), షారుఖ్‌ఖాన్(36) రాణించడంతో టైటాన్స్ 20 ఓవర్లలో 217/6 స్కోరు చేసింది. తుషార్ (2/53), తీక్షణ (2/54) రెండేసి వికెట్లు తీశారు. లక్ష్యఛేదనకు దిగిన రాజస్థాన్ 159 స్కోరుకు పరిమితమైంది. హెట్‌మైర్(32 బంతుల్లో 52, 4ఫోర్లు, 3సిక్స్‌లు), శాంసన్(41) రాణించినా లాభం లేకపోయింది. ప్రసిద్ధ్ కృష్ణ (3/24), సాయి కిషోర్(2/20).. రాయల్స్‌ను దెబ్బతీశారు.

# మెగా అప్‌డేట్.. 'విశ్వంభర' నుంచి ఫస్ట్ సింగిల్



టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో విశ్వంభర ఒకటి. ఈ సినిమా కోసం మెగా అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే గత ఏడాది దసరా కానుకగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి కీలక అప్‌డేట్‌ను వెల్లడించారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను ఏప్రిల్ 12న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. రామ రామ అంటూ ఈ ఫస్ట్ సింగిల్ రాబోతుండగా.. ఈ సందర్భంగా బాల హనుమాన్‌లతో చిరంజీవి ఉన్న కొత్త పోస్టర్‌ను పంచుకుంది. మరోవైపు ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే విడుదల చేయబోతున్నట్లు తెలుస్తుంది.
సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు.

# నన్ను అందరూ అడిగే ప్రశ్న ఇదే: దీపికా పదుకొణె



బెంగళూరు, ముంబయిలలో ఏది ముఖ్యమో చెప్పమంటే చాలా కష్టమన్నారు నటి దీపికా పదుకొణె . ఈ ప్రశ్నకు తాను ఎప్పటికీ సమాధానమివ్వలేనని చెప్పారు. తాజాగా తన ఇన్‌స్టాలో ఓ సరదా వీడియో పంచుకున్నారు. అందులో ఈ రెండు నగరాల గురించి మాట్లాడారు.
"నా చిన్నతనమంతా బెంగళూరులోనే గడిచింది. నేను దాన్ని మిస్ అవుతున్నాను. అక్కడకు వెళ్లినప్పుడల్లా నా ఇంటికి వెళ్లినట్లు అనిపిస్తుంటుంది. నా జీవితంలో ఎక్కువ భాగం అక్కడే గడిపాను. నా స్నేహితులంతా ఆ ఊర్లోనే ఉంటారు. నా స్కూల్, కాలేజీ అన్నీ బెంగళూరులోనే ఉన్నాయి. అందుకే అక్కడకు వెళ్లగానే అప్పటి రోజులు గుర్తుకు వస్తాయి. ఇక ముంబయి నాకు వృత్తిపరంగా జీవితాన్నిచ్చింది. ప్రస్తుతం ఇక్కడ నివసిస్తున్నా. అందుకే ఈ రెండు నగరాలు నాకు ఎప్పటికీ ప్రత్యేకమే. రెండింటిలో ఏది ఇష్టమో చెప్పమంటే చెప్పలేను. నా జీవితాన్ని ఈ రెండు నగరాలు ప్రభావితం చేశాయి" అని చెప్పారు. ఈ వీడియోకు 'తరచుగా అడిగే ప్రశ్న' అనే క్యాప్షన్‌ను దీపికా జోడించారు.
సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం దీపికా అప్‌కమింగ్ మూవీకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. షారుక్ కుమార్తె సుహానా నటిస్తోన్న 'కింగ్'లో దీపికా నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో సుహానాకు తల్లిగా దీపికను ఎంపిక చేసినట్లు సమాచారం. ప్రతీకార నేపథ్యంలో తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో నటించడానికి ఆమె కూడా చాలా ఉత్సాహంగా ఉన్నారని.. ప్రస్తుతం ఈ విషయంపై ఆమెతో చిత్రబృందం చర్చలు జరుపుతోందని బాలీవుడ్‌లో కథనాలు వస్తున్నాయి.

# మారి సెల్వరాజ్‌తో కొత్త సినిమా ప్రకటించిన ధనుష్





తమిళ నటుడు ధనుష్ కొత్త సినిమాను ప్రకటించాడు. తనకు కర్ణన్ వంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు మారి సెల్వరాజ్ తో మరో సినిమా చేయబోతున్నాడు ధనుష్. ధనుష్ కెరీర్‌లో 56వ చిత్రంగా ఈ సినిమా రాబోతుంది.
ధనుష్ గత కొన్ని రోజులుగా నటనకు దూరంగా ఉండి దర్శకత్వం వైపు అడుగులు వేసిన విషయం తెలిసిందే.
గతేడాది రాయన్ తో పాటు ఇటీవల జాబిలమ్మ నీకు అంత కోపమా .. సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్నాడు. ప్రస్తుతం ఇడ్లీ కడై అనే సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఇదే కాకుండా శేఖర్ కమ్ములతో కుబేరా అనే చిత్రంలో నటిస్తున్నాడు. అయితే ఈ సినిమా అనంతరం మారి సెల్వరాజ్‌తో సినిమా చేయబోతున్నాడు ధనుష్. దీనికి సంబంధించిన పోస్టర్‌ను తాజాగా పంచుకున్నాడు.
'మూలాలు గొప్ప యుద్ధాన్ని ప్రారంభిస్తాయి' అంటూ మనిషి పుర్రెను ఖడ్గంతో గుచ్చిన పోస్టర్‌ను పంచుకున్నారు మేకర్స్. కాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలు వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

# అఫీషియల్.. 'పూరి సేతుపతి' ప్రాజెక్ట్‌లో టబు.!

టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఒకప్పుడు బ్లాక్ బస్టర్‌లతో పాటు ఇండస్ట్రీ హిట్‌లను అందించిన పూరి ప్రస్తుతం సరైన విజయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ క్రమంలోనే విజయ్ సేతుపతితో చేతులు కలిపాడు.



'పూరి కనెక్ట్స్' ఈ సినిమాను నిర్మించనుండగా.. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నట్టు తెలిపింది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో ముఖ్య పాత్రలో టబు నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం తాజాగా పోస్ట్ పెట్టింది. టబు ఇందులో నెగిటివ్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జూన్ లో ప్రారంభమవుతుందని వెల్లడించింది. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇస్తామని తెలిపింది. ఈ సినిమాకు సినీ నటి చార్మి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# హార్రర్ సినిమా షూటింగ్‌లో రష్మిక మందన్నా..



కన్నడ సోయగం రష్మిక మందన్నా ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి తమ . హార్రర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఆదిత్య సర్పోట్‌దర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఆయుష్మాన్ ఖురానా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. కాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షూటింగ్ అప్‌డేట్ షేర్ చేసింది.
'మరో రెండు రోజులు రాత్రిపూట షూటింగ్ ఉండబోతుంది.. కాబట్టి నేను పెట్టే పోస్టులు, స్టోరీలు కేవలం చంద్రుడి వెలుగులో, కెమెరా లైట్స్ మధ్య కానీ, నక్షత్రాల మధ్య నుంచి ఉండవచ్చు. (మన సిటీలో చూసేందుకు వీలుకానిది) ఒప్పుకుంటారా..?' అంటూ చంద్రుడి వెన్నెలలో తీసిన స్టిల్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. అయితే లొకేషన్ ఎక్కడనేది సస్పెన్స్‌లో పెట్టేసింది. ఇప్పుడీ స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. మొత్తానికి అప్‌డేట్స్ కోసం ఎదురుచూస్తున్న తన ఫాలోవర్ల, అభిమానుల్లో తాజా పోస్ట్‌తో జోష్ నింపుతోంది.
ఇటీవలే ఛావా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది రష్మిక మందన్నా. ఈ భామ ప్రస్తుతం శేఖర్‌కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న కుబేరలో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ మూవీ జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతోపాటు రాహుల్ రవీంద్రన్ డైరెక్షన్‌లో ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రంలో నటిస్తోంది.

# ఓటీటీలో అసురుడిని ఎదురించిన ధీరుడి కథ సడెన్ ఎంట్రీ




టాలీవుడ్ హీరో ఆది సాయి కుమార్ నటించిన తాజా చిత్రం 'షణ్ముఖ' ఓటీటీ ప్రకటన వచ్చేసింది. మార్చి 21న విడుదలైన ఈ చిత్రాన్ని షణ్ముగం సప్పని దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో అవికా గోర్ హీరోయిన్‌గా కనిపించింది. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేదు. సాప్‌బ్రో ప్రొడక్షన్స్ బ్యానర్‌లో తులసి రామ్ సప్పని, షణ్ముగం సప్పని నిర్మించారు. అయతే, రవి బస్రూర్ అందించిన సంగీతం బాగా ప్లస్ అయిందని చెప్పవచ్చు.
ఒక అసురుడిని ఎదురించిన ధీరుడి కథ అనే కాన్సెప్ట్‌తో 'షణ్ముఖ' చిత్రం విడుదలైంది. ఇప్పుడు ఆహా తెలుగు ఓటీటీ వేదికగా ఈ మూవీ స్ట్రీమింగ్ కానుంది. 'ఏప్రిల్ 11'న విడుదల కానుందని ఆ సంస్థ ఒక పోస్టర్‌ను విడుదల చేసింది. . ఈ చిత్రంలో ఆదిత్య ఓం, చిరాగ్ జాని, షణ్ముగం సప్పని, మాస్టర్ మను సప్పని, మనోజ్ ఆది, వీర శంకర్, కృష్ణుడు. ఈ మూవీలో ఆది సరసన ఉయ్యాలా జంపాలా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ముద్దుగుమ్మ అవికా గోర్( గ్రాండ్‌గా రీ ఎంట్రీ ఇచ్చింది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com